RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్, బుధవారం 10 డిసెంబర్ 2025సంపుటి 100 సంచిక :9 పేజీలు 8వెల/5 రూ
Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krish-

## ఇండిగోకు కేంద్రం షాక్

- శీతాకాల సర్వీస్ షెడ్యూళ్లలో 1-0% కోత
- ఎనిమిదో రోజూ సర్వీసులకు అంతరాయం
- దేశవ్యాప్తంగా 400కి పైగా సర్వీసులు రద్దు
- ప్రజలను ఇబ్బంది పెట్టే సంస్థను ఉపేక్షించం: కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు
- 10వ తేదీ నాటికి సాధారణ స్థితి: ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్




2లో..

# పేదల అభివృద్ధి కోసమే



- తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి
- సమగ్ర ప్రణాళికతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకే డాక్యుమెంట్
- నెహ్రూ చూపిన మార్గం చిరస్మరణీయం
- జాతి వివక్షను ప్రోత్సహించేలా విద్యావిధానం ఉండొద్దు
- గ్లోబల్ సమ్మిట్ ముగింపులో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,9 డిసెంబర్, తరంగాలు:** : సామాజిక న్యాయం సాధించ డమే విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకం గా నిర్వహిస్తోన్న గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ను మంగళవారం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. తెలంగాణ నేల చాలా చైతన్యవంతమైన నేల అని, భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఈ ప్రాంతంలో ఎన్నో పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు'చివరకు స్వరాష్ట్రం సాధించుకున్నా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరుగలేదన్నారు. అందుకే ఒక సమగ్ర ప్రణా ళికతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించింది. ఒక విజన్‌తో డాక్యుమెంట్‌ను రూపకల్పన చేశాం. తెలంగాణను మూడు జోన్లుగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకు న్నాం. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం సాధించేలా విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాం' అని ముఖ్య మంత్రి చెప్పారు30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మో దీ ముందుకు సాగుతున్నారని, దాంతో పాటే తాము కూడా 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకనామీగా ఎదగాలనే లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. అన్ని వర్గాలను వారిని సంప్రదించి విజన్ డాక్యుమెంట్ రూ పొందించామని, పేదలు, రైతులు, వ్యాపారులు, యువతకు అభివృద్ధి ఫలాలు దక్కే లా డాక్యుమెంట్ రూపకల్పన చేశామని చెప్పారుఇరిగేషన్, ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమని తొలి ప్రధాని నెహ్రూ భావించేవారని, అందుకే ఆయన యూనివర్సిటీలు, ప్రాజెక్టులు ఎక్కువగా నిర్మించారని గుర్తుచేశారు. నెహ్రూ చూపిన మార్గం చిరకాలం అనుసరణీయమని చెప్పారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. పేదలకు సంక్షేమ ఫలా లు అందించాలన్నదే తమ ఆకాంక్ష అని, కొందరికి పేదరికం ఎక్స్కర్షన్ లాంటిదని, కానీ తనకు పేదరికం ఏంటో తెలుసు అన్నా రుతాను ఒక మారుమూల

వివరాలు2లో..



## భారత్ బియ్యంపై సుంకం

ట్రంప్ బెదిరింపులు

2లో..

# నువ్వా..నేనా?

**పలు పంచాయతీలో ఒకే పార్టీలో ఇద్దరు నేతలు మధ్య పోటీ**

- విత్ డ్రాకు ససేమిరా అగ్రనేతలకు తలనొప్పిగా మారిన వ్యవహారం..
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో సేమ్ సీన్ రిపీట్
- ప్రచారానికి ముఖం చాటేస్తున్న అగ్ర నేతలు..
- షాద్‌నగర్ నియోజకవర్గంలో పల్లె పంచాయతీ

**షాద్ నగర్, 9 డిసెంబర్, తరంగాలు:** స్థానిక పోరు పార్టీ నేతల మధ్య పంచాయతీ పెట్టింది. అధికార పార్టీలో పరిస్థితి ఉందంటే అనుకోవచ్చు.. ప్రతిపక్ష పార్టీలో ను సేమ్ సీన్ రిపీట్ అవుతుంది. ఐదేళ్లకొకసారి వచ్చే స్థానికపోరు లో సర్పంచ్ పదవిపై అందరికీ

వివరాలు2లో..

# పెట్టుబడుల జాతర

- రెండు రోజుల్లో 5.75 లక్షల కోట్లు
- ఫార్మా, డేటా, ఫుడ్ ప్రాసెసింగ్, ఎనర్జీ రంగాల్లో భారీ ప్రాజెక్టులు
- ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పలు కంపెనీల ఎంఓయూ



2లో..

# ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారు



- ఎన్నికల కమిషన్‌ను దానికే వాడుకుంటున్నారు
- ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తున్న ప్రభుత్వం
- ఎస్ఐఆర్‌పై చర్చలో ప్రతిపక్షాలు

**న్యూఢిల్లీ 9 డిసెంబర్, తరంగాలు:** ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకే ఎన్నికల కమిషన్‌ను నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభు త్వం వాడుకుంటోందని లోక్‌సభలో ప్రతిపక్షాలు విమర్శిం చాయి. మంగళవారం ఎన్నికల సంస్కరణలు, ఎస్ఐఆర్ పై లోక్‌సభలో చర్చ జరిగింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రతిపక్ష పార్టీల నేతలు ప్రభుత్వ తీరును

వివరాలు3లో..

# 'అటువైపు వెళ్లొద్దు'..



## అయ్యప్ప భక్తులకు కేరళ అధికారుల అలర్ట్

శబరిమల (కేరళ): శబరిమల అయ్యప్ప దర్శనానికి వచ్చే భక్తులకు కేరళ అటవీ అధికారులు కీలక సూచన చేశారు. సన్నిధానానికి సమీపంలో ఉన్న ఉరళ్‌కుళి జలపాతాన్ని సందర్శించొద్దని సూచించారు. వన్యప్రా ణుల నుంచి ముప్పు పొంచి ఉండటం, తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో అప్రమత్తమైన అటవీ శాఖ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. భక్తుల భద్రత దృష్ట్యా ఈ అడ్వైజరీని జారీ చేస్తున్నట్లు సన్నిధానం స్పెషల్ డ్యూటీ

వివరాలు2లో..

## కాంగ్రెస్ మొదటి నుంచీ

# 'వందేమాతర' వ్యతిరేకి!



- నెహ్రూ వారసత్వంగా వ్యతిరేకత కొనసాగుతున్నది బ్రిటిష్ సంస్కృతి అనుసరించేవారికి గీతం విలువ తెలియదు..
- ముస్లింలీగ్‌ను సంతృప్తిపర్చడానికే చరణాల కుదింపు
- రాజ్యసభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా విమర్శలు

**న్యూఢిల్లీ, 9 డిసెంబర్, తరంగాలు:** బ్రిటిష్ సంస్కృతిని అనుసరించేవారికి వందేమాతర గీతం విలువ తెలియదని, వారు ఎప్పటికీ దేశ ప్రజలపై గీత ప్రభావాన్ని ఆపలేరని కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. బ్రిటిష్ పాలకులు కూడా ప్రజల్లో గీత ప్రభావాన్ని ఆపలేకపోయారని, ఇక కాంగ్రెస్ నేతలేం చేయగలరని నిప్పులు చెరిగారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్

వివరాలు2లో..

# ష్..గప్..చుప్..!

**మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు: మద్యం దుకాణాలు మూసివేత**

**కరీంనగర్, 9 డిసెంబర్, తరంగాలు:** కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఈనెల 11వ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరి గే ఉమ్మడి జిల్లాలోని 380 గ్రామ పంచాయతీల్లో 1526 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. పెద్దపల్లి జిల్లాలో 95, జగిత్యాల జిల్లాలో 118, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 78 పంచాయతి లలో, కరింనగర్ జిల్లా చొప్పదండి, గంగాధర, రామడుగు, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి అనే ఐదు మండలాల పరిధిలో ని 89 పంచాయతిలలోమంగళవారం సాయంత్రం 5:00 గంటలకు

వివరాలు2లో..



# కాంగ్రెస్ మొదటి నుంచీ 'వందేమాతర' వ్యతిరేకి!

మొదటి పేజి తరువాయి

నెహ్రూ నుంచి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం వరకూ ప్రతిఒక్కరూ వందేమాతరం గీతాన్ని వ్యతిరేకిస్తూనే వస్తున్నారని దుయ్యబట్టారు.వందేమాతర గీతం 150వ ఉత్సవాల సందర్భంగా పార్లమెంట్‌లో రెండోరోజు మంగళ వారమూ చర్చ కొనసాగింది. రాజ్యసభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఈ చర్చ ప్రారంభిస్తూ.. ముస్లింలీగ్ సంతృప్తిప రిచేందుకే కాంగ్రెస్ పార్టీ 'వందేమాతర' గీతాన్ని కేవలం రెండు చరణాలకు పరిమితం చేసిందని, ఆ పనిచేయకపోతే దేశ విభజన జరిగేది కాదని అభిప్రాయపడ్డారు.గీతానికి 50 ఏళ్లు పూర్తయిన కాలంలో దేశం బ్రిటీష్ పాలకుల ఏలుబడిలో ఉండేదని, 100 ఏళ్లు పూర్తయిన సమయంలో దేశం ఎమర్జెన్సీలో చీకటి రోజుల్లో మగ్గిపోయిందని గుర్తుచేశారు. వందేమాతరం నినాదమిచ్చిన వారిని నాటి ప్రధాని ఇందిరా గాంధీ జైళ్ల పాలు చేశారని మండిపడ్డారు. భారత ప్రజల స్ఫూర్తి 'గీతం'దేశకాల, మాన పరిస్థితులతో ప్రమేయం లేకుండా వందేమాతర భారత ప్రజల్లో ఎప్పటికీ స్ఫూర్తి నింపుతూనే ఉంటుందని కొనియాడారు. గీతం జాతీయవాదాన్ని, స్వాతంత్ర్య సమరయోధులను ప్రభావితం చేసిందని, స్వాతంత్ర్య పోరాటానికి శక్తినిచ్చిందని పేర్కొన్నారు. 'సరిహద్దుల్లో సైనికుడు లేదా శాంతిభద్రతలను కాపాడే పోలీసులు తమ జీవితాన్ని త్యాగం చేసేటప్పుడు పలికే నినాదం వందేమాతరమే' అని అమిత్‌షా ఉద్ఘాటించారుపశ్చిమ బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నందునే, కేంద్ర ప్రభుత్వం వందేమాతరంపై రాద్ధాంతం చేస్తోందని సోమవారం కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ చేసిన ఆరోపణలపై అమిత్‌షా అభ్యంతరం వ్యక్తం చేశారు. వందేమాతరం గీత రచయిత బంకిం చంద్ర చటర్జీ బెంగాల్‌కు చెందిన వ్యక్తి అయినప్పటికీ, ఆయన రాసిన గీతం బెంగాల్‌కే పరిమితమైంది కాదని అమిత్‌షా వ్యాఖ్యానించారు.

# ష్..గప్..చుప్..!

మొదటి పేజి తరువాయి

ప్రచారం ము గిసిందిఅభ్యర్థులు తమ ప్రచారాన్ని ము గించి డబ్బుల పంపకం పై దృష్టి సారించారు.ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే నిషేధాజ్ఞలు మంగళవారం సా యంత్రం 5 గంటల నుండి (%బావవి% 163 బి ఎ న్ ఎస్ ఎస్) అమలులోకి వచ్చాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమి గూడటం నిషేధం విధించారుపోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11వ తేదీ, గురువారం ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నాడు) సాయంత్రం ఓట్ల లెక్కింపు ఫలితాల వెల్లడి జరుగుతుందిగుప్పుమంటున్న గుట్టకింది పల్లెలు..గ్రానైట్ గుట్టలు విస్తరించిన ఉన్న పల్లెల్లో పంచాయతీ ఎన్నికల జోరు కొనసాగుతుంది. గుట్టకింది గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుంది. కరీంనగర్ జిల్లా మొదటి విడకలు ఎన్నికలు జరగనున్న గంగాధర మండలం గర్షకుర్తి, మధురానగర్, గట్టుబుత్కూర్, ఒద్యారం, ఆచంపల్లి, నర్సింహుల పల్లిలాంటి గ్రామాల్లో అభ్యర్థులు మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. ఇక్కడ పోటీచేసే అభ్యర్థులు కోటి రూపాయల వరకు ఖర్చు చేస్తున్నారుఅలాగే ఇక్కడ చాలా చోట్ల గ్రానైట్ వ్యాపారులే గెలిచే అభ్యర్థులకు డబ్బులు అందజేశారు. అలాగే మధురానగర్, బూరుగుపల్లి, గరకుర్తి గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం వేగంగా పెరుగుతుండడంతో ఇక్కడ పోటీ చేసే అభ్యర్థులు కూడా పోటీపడి ఖర్చు పెడుతున్నారుగంగాధర మండల కేంద్రంలో జరిగే వారసంత ద్వారా పంచాయతీకి ఏటా కోటిన్నర రూపాయల ఆదాయం వరకు వస్తుంటుం ది. ఇక్కడ కూడా అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడుతున్నారు. కొత్తపల్లి మండలం ఎలగందుల, బావుపేట, ఖాజీపూర్, కమాన్పూర్, బద్దిపల్లి, నాగులమ ల్యాల గ్రామాల్లో గ్రానైట్ విస్తరించిన ఉండడంతో ఆయా గ్రామాల్లో అభ్యర్థులు పోటీప డి ఖర్చుపెడుతున్నారు.

### భారత్ ఫ్యూచర్ సిటీతో

# 13 లక్షల మందికి ఉద్యోగాలు

హైదరాబాద్, : దేశీయ, అంతర్జాతీయ పెట్టు బడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలలలో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలను మంగళవారం ఆయన గ్లోబల్ సమ్మిట్‌లో వివరించాభవిష్యత్ నగరాన్ని ఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ సిటీ, ఎంటర్ టెయిన్ మెంట్, క్రీడలు, డేటా సెంటర్స్, అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల జిల్లాలుగా మొత్తం ఆరింటిని నెలకొల్పనున్నట్టు శ్రీధర్ బాబు చెప్పారు. 'ఇక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు దొరుకుతాయి9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తాం. మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నాం. వచ్చే ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయి. ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుంది. అర్బన్ ఫారెస్టులతో అంతా పచ్చదనం పర్చుకుని కనిపిస్తుంది. వన్ తారా వన్య ప్రాణుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఫౌండేషన్ ఒప్పందం కుదుర్చుకుంది' అని పేర్కొన్నారు. 'లైఫ్ సైన్సెస్'లో రూ.63 వేల కోటుగడచిన రెండేళ్లలో ఒక్క లైఫ్ సైన్సెస్ రంగంలోనే రూ.63 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# ఇండిగోకు కేంద్రం షాక్

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: ఇండిగో విమానయాన సంస్థ పరిధిలో ఆపరేషనల్ సంక్షోభం కొనసాగుతూనే ఉంది. ఎనిమిదో రోజు మంగళవారమూ దేశవ్యాప్తంగా దేశవ్యాప్తంగా 400 కిపైగా విమాన సర్వీసులకు అంతరాయం కలిగింది. ఈ వ్యవహారంపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) మరోసారి తీవ్రం గా స్పందించింది. శీతాకాల షెడ్యూళ్లలో 'ఇండిగో' కేటాయించిన సర్వీసుల్లో 10 శాతం కోత విధిస్తున్నట్లు ప్రకటించిందీంతో సంస్థ పరిధిలో రోజుకు 2,200 విమాన సర్వీసులు న డుస్తుండగా, వాటిలో 200కు పైగా సర్వీసులు తగ్గనున్నాయి. సర్వీసుల డిమాండ్ ఎక్కువగా ఉన్న ఏరియాల్లోనూ ఈ కోత ఉంటుందని తెలిసింది. ప్రధాని మోదీ కూడా మొదటిసారి ఇండిగో సంక్షోభంపై మాట్లాడారు. వ్యవస్థలను మెరుగుపరిచేందుకే నిబంధనలనీ, ప్రజలను ఇబ్బందిపెట్టేందుకు కాదని తెలిపారు. కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు లోక్‌సభలో స్పందిస్తూ.. ఎంత పెద్ద సమస్థ అయినా సేవలు, భద్రత విషయంలో రాజీలేదని ఇండియా సంక్షోభాన్ని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారసంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ 'ఎక్స్'లో విడుదల చేసిన వీడియో సందేశంలో విమాన సర్వీసుల అంతరాయంపై ప్రయాణికులకు క్షమాపణలు తెలిపారు. సర్వీసుల అంతరాయం విషయానికొస్తే.. ఢిల్లీ ఎయిర్‌పోర్టు పరిధిలో 52 విమానాలు, బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో 121 సర్వీసులు, హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో 58 సర్వీసులు, ముంబై ఎయిర్‌పోర్టులో 31, చెన్నులో 41 సర్వీసులు రద్దయ్యాయి. అలాగే కేరళ, గుజరాత్, అగర్తలా వంటి ఇతర ఎయిర్‌పోర్టుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. దేశీయ విమానయాన రంగంలో ఇండిగో 64.2 శాతం వాటా కలిగి ఉందిఅందుకే సంస్థ పరిధిలోని సంక్షోభం యావత్ దేశ విమానయాన నెట్‌వర్క్ దెబ్బతీస్తున్నది. సంస్థ పరిధిలో ప్రస్తుతం 400 విమానాలుప ప్రయాణికులకు సేవలందిస్తున్నాయి. ఒక ఏడాదిలో సుమారు 10 కోట్ల మందిపైగా ప్రయాణికులు ఇండిగో సర్వీసులను వినియోగిస్తారు. కాబట్టి, సర్వీసుల్లో చిన్న అంతరాయం ఏర్పడినా, ఎక్కువ మంది ప్రయాణికులను ప్రభావితం చేస్తుంది. ఇండిగో సంక్షోభంపై ఏఐసీసీ అగ్రనేత 'ఎక్స్' ద్వారా స్పందించారు. దేశీయ విమానయానంపై ఇండిగో గుత్తాధిపత్యాన్ని చలాయిస్తుందని మండిపడ్డారు.నిబంధనలు వేధించేందుకు కాదు.. : ప్రధాని నరేంద్ర మోదీఇండిగో సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ తొలిసారి స్పందించారని కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు మీడియాకు వెల్లడించారు. ఢిల్లీ వేదికగా జరిగిన ఎన్డీయే సమావేశంలో మోదీ మాట్లాడారని తెలిపారు. 'వ్యవస్థలను మెరుగుపర్చేందుకే నిబంధనలు ఉంటాయి తప్ప.. అవి ప్రజలను వేధించేందుకు కాదు. చట్టాలు ప్రజలపై భారంగా పరిణమించకూడదు' అని మోదీ అభిప్రాయపడ్డారని తెలిపారుఎంత పెద్ద సంస్థనా సహించేది లేదు.. : కేంద్ర పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడఇండిగో సంక్షోభంపై లోక్‌సభలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. 'ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించే ఏ సంస్థను ఉపేక్షించబోం. ఎంత పెద్ద సంస్థనా సహించబోం. ప్రయాణికులకు సేవలు అందించే విషయంలో వెనుకాడం. భద్రత విషయంలో రాజీ లేదు. విమానాశ్రయాల్లో నెలకొన్న పరిస్థితులను మళ్లీ సాధారణ స్థితికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాంటికెట్లకు సంబంధించిన రీఫండ్ అందిస్తున్నాం. లగేజీని కూడా ప్రయాణికులకు చేర్చే చర్యలు కొనసాగుతున్నాయి. డీజీసీఏ ఇప్పటికే ఇండిగో యాజమాన్యానికి షోకాజ్ నోటీసులిచ్చింది. దర్యాప్తు ప్రారంభమైంది. దర్యాప్తు అనంతరం తగిన చర్యలు తీసుకుంటాం. డీజీసీఏ నిబంధనలు కచ్చితంగా అమలు చేస్తామని ఇండిగో హామీ ఇచ్చింది. రోస్టరింగ్ నియమాలను అమలులో వైఫల్యమే సర్వీసుల రద్దుకు దారితీసింది. ఈరంగంలో మేం గుత్తాధిపత్యానికి తావు ఇవ్వం' అని స్పష్టం చేశారు.సర్వీసులు సాధారణ స్థితికి: సీఈఎఇండిగో సంక్షోభంపై తాజాగా సంస్థ సీఈవో పీటర్ ఎల్బర్స్ 'ఎక్స్' వేదికగా వీడియా విడుదల చేశారు. 'మా సంస్థ పరిధిలో విమానయాన కార్యకలాపాలు ఈనెల 10 నాటికి సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి. సర్వీసుల అంతరాయం మిమ్మల్ని తీవ్రంగా బాధించాయని తెలుసు. అందుకు మేం చింతిస్తున్నాం. అందుకు మా క్షమాపణలు. ఇప్పటికే 745.7 కోట్ల మేర ప్రయాణికులకు రీఫండ్ చేశాం. విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన లగేజీని మీ ఇంటివద్దకు చేరుస్తున్నాం. ప్రభుత్వానికి మా సహకారం అందిస్తున్నాం. సంక్షోభ సమస్యలకు గల కారణాలను గుర్తించి పరిష్కరించే పనిలో ఉన్నాం' అని స్పష్టం చేశారు.

# పేదల అభివృద్ధి కోసమే

మొదటి పేజి తరువాయి

గ్రామంలోని రైతు కుటుంబం నుంచి వచ్చానని, పేదలు, రైతుల సమస్యలు బాగా తెలుసు అన్నారు. తనకు పేదలు, దళితులు, ఆదివాసీలతో మంచి అనుబంధం ఉందని, పేదల కష్టాలు తెలిసినవాడిగా ప్రతీ పేదవాడికి సంక్షేమం అందించాలన్నదే తన తపన వెల్లడించారు. తన ఆలోచనలు, డాక్యుమెంట్ కూడా పేద లు, రైతుల చుట్టే తిరుగుతుందన్నారు. కు లం, మతం ఆధారంగా విద్యాసంస్థలు ఉం డటం సరికాదని, అన్ని కులాలు, అన్ని మతాలు ఒకేచోట చదవాలనేదే తన ఆశయమని స్పష్టం చేశారుఎట్టి పరిస్థితుల్లో జాతి వివక్షను ప్రొత్సహించేలా విద్యా విధానం ఉండొద్దని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. విద్యార్థి దశలోనే కులవివక్షను నిర్మూలించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీలకు ఒకే చోట విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నామని, అట్టడుగువర్గాల, పేదల అభివృద్ధి కోసమే ఈ తెలంగాణ రైజింగ్-2047 విజ న్ డాక్యుమెంట్ అని ప్రకటించారు. రైజింగ్ విజన్‌డాక్యుమెంట్‌ను 83 పేజీలతో రూపకల్పన చేశారుడాక్యుమెంట్‌లో యువత, మహిళలు, రైతులకు ప్రాధాన్యత ఇచ్చారు. 10 కీలక వ్యూహాలతో మూడు భాషల్లో రూ పొందించారు. సమతుల్య అభివృద్ధికి క్యూర్, ప్యూర్, రేర్‌విధానం తీసుకొచ్చారు. పెట్టుబడుల ఆకర్షణ, పాలనలో పారదర్శకత విధానపరమైన నిర్ణయాలను ప్రోత్స హించాలని నిర్ణయించారు. గేమ్‌ఛేంజర్ ప్రా జెక్ట్‌లకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాల రూపకల్పన చేసినట్లు ముఖ్యమంత్రి చెప్పారుఇది సినీ ఇండస్ట్రీకి దక్కిన గౌరవం: ప్రముఖ నటుడు చిరంజీవితెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పాల్గొనడం కేవలం చిరంజీవికి వచ్చిన ఆహ్వానం మాత్రమే కాదని, మొత్తం సినీ ఇండస్ట్రీకి దక్కిన గౌరవం అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ ఫిల్మ్ హబ్‌గా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ఎంతో తాపత్రయ పడుతున్నారని, ఇతర భాషల వాళ్లు కూడా ఇక్కడికి వచ్చి షూటింగ్‌లు చేసుకునేలా సౌకర్యవంతమైన వాతా వరణం క్రియేట్ చేశారని కొనియాడారు.ప్రభుత్వం తరపున ఇండస్ట్రీకి పూర్తి మద్దతు ఇచ్చి ప్రొత్సహిస్తున్నారని స్పష్టం చేశారు. గ్లోబల్ సమ్మిట్ ముగింపు వేడుకల్లో చిరంజీవి పాల్గొని మాట్లాడారు. ఇంత గొప్ప సభ లో పాల్గొనే అవకాశం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పారు. విభిన్న రంగాలకు చెందిన నిష్ణాతులు ఇక్కడ ఉన్నారు. వారితో కలిసి వేదిక పంచుకోవడం చాలా గౌరవంగా భావిస్తున్నాను. త్వరలోనే సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి మరిన్ని సమావేశాలు నిర్వహిస్తాంరేవంత్ రెడ్డి కలలుగన్నట్లుగా హైదరాబాద్‌ను ప్రపంచానికి సినీ హబ్‌గా మార్చే ప్రయత్నంలో భాగస్వామ్యం అవుతాం. యువత చెడు వ్యస నాల వైపు మళ్లకుండా చిత్ర పరిశ్రమ చేయగలదు. ఇదే ఆలోచనతో కొరియా ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రొత్సహించిందని చిరంజీవి గుర్తుచేశారు. సిల్క్ డెవల ప్‌మెంట్ చేస్తే చాలు.. అనుకున్నది సాధించగలం అన్నారు. అత్యాధునిక స్టూడియోలు పెట్టేందుకు ఇప్పటికే ఎంతోమంది ఇక్కడికి వచ్చారని, చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందితే జీడీపీకి కూడా ఎంతో ఉపయోగమని అభిప్రాయపడ్డారచిత్ర పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ నేర్పే అకాడమీ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డికి సూచించినట్లు చిరంజీవి చెప్పుకొచ్చారు. ఈ గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి చిరంజీవి ఎలాగైనా రావాలని, రేవంత్ రెడ్డి నా దగ్గరికి మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబును పంపించారు. ఆ సమయానికి నేను అన్నపూర్ణ స్టూడియోలో అమ్మాయితో డాన్స్ వేస్తున్నాను అని చెబుతూ చిరంజీవి నవ్వు లు పూయించారు.డాక్యుమెంట్‌లో దార్శనికత: ఆనంద్ మహీంద్రా తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌లో యువ త, మహిళలు, అభివృద్ధి అన్ని సమ్మిళితంగా ఉన్నాయని మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంర దా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్2047 చూస్తే నిపుణులు, తెలంగాణ ప్రజలు కలిసి రూపొందించిన పత్రంలా అనిపించిందని అన్నారు. మంగళవారం భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ విజన్ డాక్యుమెంట్ రిలీజ్ సందర్భంగా మాట్లాడిన మహీంద్రా..తెలంగాణ రైజింగ్ విజన్ బ్లూప్రింట్ చూశానని, స్ఫూర్తిదాయక విజన్ డాక్యుమెంట్ రూపొందించినందుకు, ఆ దార్శనికతకు సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలుపుతున్నానన్నారు. దీర్ఘకాలిక లక్ష్యాలతో డాక్యుమెంట్ రూపొందించారని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీకి చైర్మన్‌గా ఉండాలని మొదట సీఎం నన్ను అడిగారని, కానీ ఇప్పటికే టెక్ మహీంద్ర యునివర్సిటీకీ చైర్మన్‌గా ఉన్నందున వద్దని చెప్పానని గుర్తు చేశారు.

# నువ్వా..నేనా?

మొదటి పేజి తరువాయి

కళ్ళు ఉంటాయి. అవకాశం వచ్చినప్పుడు పదవి దక్కించుకోవాలని ఎత్తు గడలు వేస్తారు. ఒకే పార్టీలో అదే పదవీ కోసం ఇద్దరి నేతలు ఎన్నికల బరిలో నిలబడితే ఆయా పార్టీ నేతలు,కార్యకర్తలు ఎవరి కి మద్దత్తు ఇవ్వాలో తెలియక అయోమయంలో పడ్డారుజిల్లాలో ఇప్పుడు అధికార, ప్రతిపక్షంలో ఇదే సీన్ కనిపిస్తుంది. ఒక పార్టీలో ఒకరే పోటీలో ఉంటే గెలుపు కోసం ఎంతైనా ప్రయత్నించవచ్చు.. దాని అదే పార్టీ నుంచి ఒకే పదవికి ఇద్దరు పోటీ పడుతుంటే అది అగ్రనేతలకు తలనొప్పి వ్యవహారంగా మారక తప్పదు..నామినేషన్ల సమయంలో దీనిని సీరియస్ గా తీసుకోని అగ్రనేతలు ఇప్పుడు అయోమయంలో పడ్డారుఎవరి వైపు ప్రచారం చేయాలో అర్థం కాక అలాంటి గ్రామాలకు వెళ్లడమే మానేశారు..మిగతా గ్రామాలపై దృష్టి పెట్టారు..షాద్ నగర్ నియోజకవర్గంలో తలనొప్పిగా మారిన ఈ వ్యవహారం ఇరు పార్టీలకు నష్టం తెస్తుంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఫరుక్ నగర్, కొత్తూరు, నందిగామ, కేశంపేట, కొందుర్గు, చౌదరి గూడ మండలాలలో 153 గ్రామ పంచాయతీలు ఉండగా 1070 వార్డులు ఉన్నాయి.తలలు పట్టుకుంటున్న నేతలు..సాధారణంగా రెండు పార్టీల మధ్య నువ్వా, నేనా అన్న రీతిలో పోటీ జరగడం మనం చూస్తూనే ఉంటాం. కానీ ఒకే పార్టీ నుంచి ఇద్దరు వ్యక్తులు నువ్వా, నేనా అన్న రీతిలో పోటీ పడడం ఇక్కడ విచిత్రంగా అనిపించే అంశం. అసెంబ్లీ సమయంలో పార్టీలకు సేవలు అందించిన నాయకులు సర్పంచ్ పదవులపై ఆశ పెట్టుకున్నారు. ఇలాంటి వాళ్లు గ్రామానికి 10 మంది చొప్పున ఉన్నారు. కానీ, రిజర్వేషన్ల పుణ్యమా అని కొందరు పోటీకి అవకాశం లేకపోగా మరికొందరి పార్టీ నేతలను అయోమయం చేస్తుందిఆయా పార్టీ పదవులో ఉన్న వారు ఇద్దరూ నుంచి నలుగురు దాకా నామినేషన్లు వేశారు.అతి కష్టం మీద ఒకరిద్దరూ తమ నామినేషన్లను విత్ డ్రా చేసుకోగా చాలాచోట్ల ఇద్దరు పోటీ చేస్తుండడం పార్టీకి తలనొప్పిగా మారింది. ఉదాహరణకు ఎలికట్ట గ్రామాన్ని తీసుకుంటే ఇక్కడ కాంగ్రెస్ నుంచి ఇద్దరు, టిఆర్ఎస్ నుంచి ఇలా ఉంటే కొన్నిచోట్ల కాంగ్రెస్ నుంచి ఇద్దరు పోటీ పడుతుండగా బీఆర్ఎస్ నుంచి ఒక్కరే పోటీపడుతున్నారుఇది కాంగ్రెస్‌కు నష్టం చేకూర్చే అంశం కాగా మరికొన్నిచోట్ల కాంగ్రెస్ నుంచి ఒక్కరే పోటీలో ఉండగా బీఆర్ఎస్ నుంచి ఇద్దరు రంగంలో ఉన్నారు. ఇది ఆ పార్టీకి నష్టం చేకూరుస్తున్న అంశం.గ్రామీణ ప్రాంతాలలో బలంగా ఉన్నవి ఈ రెండు పార్టీలే.. సర్పంచ్, వార్డు పదవుల కోసం ఇద్దరు చొప్పున పోటీ ఉండడం నేతలకు మింగుడు పడనిదిగా మారింది. ప్రచారం లో తమకు మద్దతు ఇవ్వాలని పార్టీ నేతల వద్దకు వచ్చిన అభ్యర్థులకు ప్రజాబలం ఉన్న వారే గెలుస్తారంటూ పరోక్షంగా వారిని తిప్పి పంపుతున్నారు.

# భారత్ బియ్యంపై సుంకం

వాషింగ్టన్ : భారత్ బియ్యంతో సహా వ్యవసాయ దిగుమతులపై సుంకాలు విధించేందుకు తన ప్రభుత్వం సిద్ధంగా ఉందని అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ బెదిరించారు. భారత్ నుంచి సబ్సిడీతో దిగుమతి అవుతున్న బియ్యం అమెరికా మార్కెట్లను దెబ్బతీస్తోందని, ఫలితంగా దేశంలో ధరలు పడిపోతున్నాయని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని అమెరికా రైతులు కోరుతున్నారని ట్రంప్ చెప్పారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమెరికా మార్కెట్లను దెబ్బతీస్తున్న దేశాలను గుర్తించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కెనడా నుంచి దిగుమతి అవుతున్న ఎరువులపై కూడా సుంకాలు విధిస్తామని తెలిపారు. అమెరికా ఉత్పత్తులను పెంచేందుకు భారీగా సుంకాలను విధించే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. భారత్, థాయిలాండ్, చైనా వంటి దేశాలు పెద్దయెత్తున మోసానికి పాల్పడుతున్నాయని లూసియానాలోని కెన్నడీ రైస్ మిల్లు సిఇఒ మెర్లీ కెన్నడీ.. దేశాధ్యక్షుడికి ఫిర్యాదు చేశారు. దీంతో ఏయే దేశాల నుంచి చౌకగా సరుకులు డంపింగ్ అవుతున్నాయో పరిశీలించాలని ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్‌ను ట్రంప్ కోరారు.

# పెట్టుబడుల జాతర

%హైదరాబాద్, : తెలంగాణ ప్రభుత్వం భారీగా జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించింది. విజన్ డాక్యుమెంట్-2047 ప్రకటించేందుకు ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైంది. ఈ సమ్మిట్‌లో భాగంగా తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తాయి. సదస్సు నిర్వహించిన రెండు రోజుల్లో కలిపి రికార్డు స్థాయిలో రూ. 5.75 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీలు ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకున్నాయిఇందులో ముఖ్యంగా విద్యుత్, ఫార్మా, డేటా, పర్యాటక రంగాలు ఉన్నా యి. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండోరోజు వివిధ కంపెనీల ప్రతిని ధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకురావడంతో వారి తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యో గాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్దఎత్తున ఉద్యోగాలు రానున్నాయి.ఇన్ఫ్రాకీ డీసీ పార్క్స్ 150 ఎకరాల్లో 1 గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టేందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చిం ది. జేసీకే ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్లతో డేటా సెంటర్లు, ఏజీపీ గ్రూప్ రూ. 6,750 కోట్ల పెట్టుబడితో 1 గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయ నుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ. 3,500 కోట్ల పెట్టుబడి ద్వారా 3 వేల మందికి ఉద్యోగాలు రాబోతున్నాయిఫెర్టి స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ. 2 వేల కోట్లు, పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ. 200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు. వింటేజ్ కాఫీ అండ్ బెవ రేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్‌ఉడ్రైడ్ కాఫీ ప్లాంట్ స్థాపనకు రూ. 1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా 1,000 మంది వరకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ. 1,500 కోట్ల పెట్టుబడి, కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ. 1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది. ద్వారా 3 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అరబిందో ఫార్మా రూ. 2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3 వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు.ఫార్మా రంగంలో పెట్టుబడులు..హెటిరో సంస్థ మందుల తయారీ యూని ట్ల విస్తరణకు రూ. 1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9 వేలకి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు. గ్రాన్యూల్స్ ఇండియా రూ. 1,200 కోట్ల పెట్టుబడితో 2,500 నుంచి 3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ. 1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవలకోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందిఆహార తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ. 650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ. 150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఆక్వెలాన్ నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది.

# 'అటువైపు వెళ్లొద్దు'..

మొదటి పేజి తరువాయి

రేంజ్ ఆఫీసర్ అరవింద్ బాలకృష్ణన్ తెలిపారుచిరుత దాడులను అడ్డుకోవాలంటే.. అడవుల్లోకి మేకలను వదలండి - మహా మంత్రఅయ్యప్ప సన్నిధానానికి అటవీ మార్గంలో వెళ్లే కొందరు భక్తులు.. ఉరల్‌కుళి జలపాతం వద్ద స్నానం చేసి స్వామిని దర్శించుకునేందుకు వెళుతుంటారని బాలకృష్ణన్ చెప్పారు. పండితవాళానికి సుమారు 400 మీటర్ల దూరంలో ఉన్న ఈ జలపాతం వద్ద ఇటీవల తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద ఈ ప్రాంతంలోకి ప్రవేశం పూర్తి నిషేధమన్నారు. ఈ ప్రాంతంలో ఏనుగుల గుంపు సంచరిస్తూ ఉంటుందని, ముఖ్యంగా సాయంత్రం వేళల్లో ఈ జలపాతానికి దూరంగా ఉండాలని భక్తులకు సూచించారు. జలపాతానికి వెళ్లే మార్గం కూడా జారే స్వభావం ఉండడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. కాబట్టి శబరిమల వచ్చే భక్తులు ఈ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని బాలకృష్ణన్ సూచించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper



# జనరల్ స్థానాలలో బరిలో ఉన్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించండి

**మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలంటే బీసీలు సర్పంచ్ సీట్లను అత్యధికంగా కైవస ం చేసుకోవాలి**

**పార్టీ పరంగా టికెట్ లు ఇస్తామన్న పార్టీలు ఇప్పుడు ఎవరు నోరు మెదపడం లేదు**

**ఈనెల 15న ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడిస్తాం**

**చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణలో వడ్ల కొండ వేణుగోపాల్ గౌడ్ వెల్లడి**



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు : బీసీలను మోసం చేసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పాలంటే ప్రస్తుతం జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి బీసీల రాజకీయ చైతన్యాన్నీ చాటి చెప్పాలని బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ జిల్లాలోని బీసీలకు పిలుపునిచ్చారు. మంగళవారం హన్మకొండ బాలసముద్రంలోని ప్రెస్ క్లబ్ లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15,16 వ తేదీలలో చేపట్టబోయే పార్లమెంట్ ముట్టడి వాల్ పోస్టర్ ను బీసీ జేఏసీ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్లకొండ వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ చట్టబద్ధంగా 42శాతం రిజర్వేషన్లు ఇవ్వలేమని, పార్టీపరంగా 60 శాతం ఇస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ మొన్న గాంధీభవంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో గానీ, మక్తల్, కొత్తగూడెం, హుస్నాబాద్ లలో జరిగిన బహిరంగ సభలో గానీ సీఎం రేవంత్ రెడ్డి గానీ, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ఆ మాటే మాట్లాడడం లేదని, బీసీలను మోసగించడానికి 60 శాతం అంటూ డ్రామాలాడారని ఆయన మండిపడ్డారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన సందర్భంలో 42శాతం బీసీ రిజర్వేషన్ల గురించి ప్రధానితో చర్చించకపోవడం బీసీలను నయవంచనకు గురిచేయడం కాదా.. అని ఆయన ప్రశ్నించారు..? కనీసం తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ నీ కలిసిన సందర్భంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై పార్లమెంటు స్తంభింపజేసి కేంద్రం పై ఒత్తిడి పెంచాలని, పార్లమెంట్ నడుస్తున్నందున పార్లమెంట్లో కార్యాచరణ పై ఎందుకు చర్చించలేదో బీసీ సమాజానికి సీఎం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.అడగాల్సిన కాంగ్రెస్ అడగడం లేదని, చేయాల్సిన బిజెపి బీసీ రిజర్వేషన్ల బిల్లు ను తొక్కిపెడుతుందని, బీసీలను నమ్మించి మోసం చేయడంలో బిజెపి కాంగ్రెస్ దొందు దొందేనని, వారి అబద్ధాలకు ఎన్ని అవార్డులు ఇచ్చిన సరిపోవని ఆయన ఎద్దేవ చేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 5380 సర్పంచ్ స్థానాలు దక్కేవని, బీసీ రిజర్వేషన్లను 17 శాతం కు తగ్గించడం వలన కేవలం 2300 సర్పంచ్ సీట్లు బీసీలకు వచ్చినవి.. ఇలా బీసీలను మోసం చేశారని, రాజకీయ పార్టీలు బీసీలకు చేసిన మోసానికి బుద్ధి చెప్పాలంటే రాష్ట్రంలోని జనరల్ స్థానాలలో నిలబడిన బీసీ అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించి సర్పంచ్ ఎన్నికలలో బీసీల సత్తాను చాటి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ఆమోదించాలని ఈనెల 15వ, తేదీన ఢిల్లీలో పార్లమెంటును ముట్టడించడానికి జిల్లా నుండి పార్టీలకతీతంగా వేలాదిమంది ఢిల్లీకి తరలి రావాలని, 16వ తేదీన ఢిల్లీలో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నేతలు దొడ్డపల్లి రఘుపతి, డా. చిర్ర రాజు, బోనగాని యాదగిరి గౌడ్, తమ్మేల శోభరాణి, తెల్ల సుగుణ, కిషోర్ భీమగాని యాదగిరి, బక్కి అవినాష్ తదితరులు పాల్గొన్నారు

# ఓటర్లు ప్రలోభాలు,ఒత్తిళ్లకు లొంగొద్దు

**నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**ప్రజాస్వామ్య విశ్వాసంతో ఓటెయ్యండి**

**తాసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయక్**




పర్వతగిరి, డిసెంబర్ 9, తరంగాలు: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటరు ఎలాంటి ప్రలోభాలకు,ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజాస్వామ్య విశ్వాసంతో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్ నాయకులు అన్నారు. మంగళవారం పర్వతగిరి మండల కేంద్రంలో మదర్ తెరిస్సా మండల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ అవగాహన ర్యాలీకి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మండల స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్ సెర్ప్ డిపిఎం కొల్లూరి శంకర్ లతో కలిసి ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ ఎంపీడీవో కార్యాలయం నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు కిలోమీటర్ పొడవున భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి ప్రతి ఒక్కరు ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి పౌరుడు మనదేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాతంతో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.అంతేకాకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. మతము,జాతి,ప్రాంతము, కులము, వర్గము, భాష భేదం లేకుండా ఎలాంటి ప్రలోభాలకు ఒత్తిళ్లకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం శంకర్,ఏపిఎం రాజీరు, మండల సమైక్య ప్రతినిధులు స్వప్న,ఫరీదా బేగం,సిడిపిఓ డెబోరా, సీసీలు కొమురయ్య శ్యాంసన్, సుధాకర్, దేవేంద్ర, సీఈఓ శ్రీనివాస్, ఐపీడీఎస్ సీఈఓ శ్రీనివాస్, సుపర్వైజర్లు, వివో ఏలు, వివో ప్రతినిధులు అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, మండల సమైక్య సిబ్బంది పూజారి రాధిక,చిట్టి మల్ల అరుణ,ఎస్వీబీ సీఆర్పీలు స్వయం సహాయక బృందాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



**జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు**

## ఆర్డిఎఫ్ కళాశాల విద్యార్థులు



పర్వతగిరి,(తరంగాలు)డిసెంబర్ 8: సీనియర్ రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలు హైదరాబాద్ లో నిర్వహించగా,ఈ పోటీలలో సుమారు 60 మంది ఆర్చరీ క్రీడాకారులు పాల్గొనగా,ఆర్డిఎఫ్ ఆర్చరీ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి,మంచి ర్యాంకులు సాధించడమే కాకుండా, ఈ నెల 10 వ తేదీన హైదరాబాద్‌లోని బేగంపేటలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ముగ్గురు క్రీడాకారులు ఎంపికయ్యారనీ ఆర్డిఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్ అన్నారు. ఇండియన్ రౌండ్ బాలుర విభాగంలో పి.వినయ్ 3వ ర్యాంక్, బి. వినయ్ 4వ ర్యాంక్ సాధించగా, రిజర్వ్ బాలికల విభాగంలో ఎస్. నాగేశ్వరి 3వ ర్యాంక్ దక్కించుకుందనీ ప్రకటనలో తెల్పారు. ఈ సందర్భంగా ఆర్డిఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్దన్, కోచ్ బండారి భరత్, వైస్ ప్రిన్సిపల్ రాజు, అకాడమిక్ హెడ్ ప్రవీణ్, ఏవో సతీష్ మరియు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఓటర్ స్లిప్‌ల పంపిణీ

**పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి**

**ఎర్రబెల్లి దయాకర్ రావు నివాసంలో ఓటర్ స్లిప్ అందచేత**



పర్వతగిరి,తరంగాలు (డిసెంబర్ 9): సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ స్లిప్‌ల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేస్తూ, పర్వతగిరి పట్టణ బూత్ లెవెల్ ఆఫీసర్ (%దీూా%) మేడిశెట్టి కరుణాకర్ పంచాయతీరాజ్ శాఖ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్ రావు నివాసాన్ని సందర్శించి,వారికి ఓటర్ స్లిప్‌లను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. ప్రజలందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల సమయంలో ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్ అందేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని,బూత్ లెవెల్ ఆఫీసర్ కరుణాకర్ తెలిపారు.

## కాంగ్రెస్, సిపిఐ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. 09, తరంగాలు:కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలో మంగళవారం కాంగ్రెస్, సిపిఐ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయాని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాంకాల భాస్కర్ సరైన అభ్యర్థి అని గుర్తించి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం దుర్గేష్, మండల అధ్యక్షులు డాక్టర్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరునాయక్ తో పాటుగ్రామ అధ్యక్షులు బీరం రాంమోహన్ రెడ్డి, మండల నాయకులు, గ్రామ ముఖ్య నాయకుల సమక్షంలో కాంగ్రెస్ నాయకులు , మాజీ సింగిల్ విండో చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ రెడ్డి ,సిపిఐ నుంచి కోరుకొండపల్లి సిపిఐ మాజీ కార్యదర్శి మాంకాల శ్రీరాములులు సీనియర్ నాయకులు అనుమాండ్ల ఉప్పల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పనికిర యాక మల్లు, మాజీ ఎంపిటిసి గుజ్జునూరి రాజు, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పనికర కొమురయ్య, మండల లీడర్ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి మంకాల భాస్కర్ మాట్లాడుతూ తనగుర్తు అయిన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు.




## టవర్ ఎక్కిన యువకుడు



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్. 0 9, తరంగాలు: టవర్ ఓ యువకుడు ఎక్కి హల్ చెల్ చేసిన సంఘటన కేసముద్రం మండలం మహమూద్ పట్నం తౌర్యా తండాలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలాఉన్నాయి. మహమూద్ పట్నం శివారు తౌర్యా తండా జీపీలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఎసబోయిన మురళీ అనే రైతు ధాన్యం విక్రయానికి తీసుకోని వచ్చాడు. ధాన్యం తూకం వేసేందుకు వారం రోజులుగా నిర్వాహకులు ఇబ్బందులు పెడుతున్నారని, నాకంటే వెనుక వచ్చిన రైతుల ధాన్యాన్ని పంపిస్తున్నాడని, నాధాన్యం తూకం వేయడం లేదని అడిగితె బీరు, బిరియాని అడుగుతున్నాడని మురళీ ఆరోపిస్తూ దగ్గరలోని టవర్ ఎక్కి హల్ చెల్ చేశాడు. విషయం తెలుసుకున్న ఎస్సై నరేష్ సంఘటన స్థలానికి చేరుకుని బాధిత రైతు మురళీతో మాట్లాడి టవర్ దిగేవిదంగా నచ్చ చెప్పడంతో దిగి వచ్చాడు.

## గ్రామాభివృద్ధే ధ్యేయంగా ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థి నునావత్ మంగమ్మ నరేష్.




కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్. 09, తరంగాలు: గ్రామాభివృద్ధి ధ్యేయంగా స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు కేసముద్రం మండలం భూక్యారం తండా గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి నునావత్ మంగమ్మ నరేష్ తెలిపారు. పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ప్రజల అవసరాలు తీర్చేలా ప్రజాసేవ చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంగమ్మ నరేష్ తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి పరచడానికి, ప్రజాసంక్షేమానికి పాటుబడి స్వతంత్ర అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారు

మొదటి పేజి తరువాయి

తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బ తీస్తున్నారని అన్నారు. పాత పద్ధతిలోనే ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియ జరగాలని డిమాండ్ చేశారు. పతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఇసి నియామకంలో మోడి, అమిత్ షాకు ఎందుకంత ఆసక్తి అని ప్రశ్నించారు. రాజ్యాంగ వ్యవస్థలను చేతుల్లోకి తీసుకోవడమే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఎజెండా అని, ఆ ఎజండానే ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. ఆర్ఎస్ఎస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్నారు.దేశంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల కమిషనర్లకు మోడి, అమిత్ షా బహుమతులిస్తున్నారని, కేంద్రం, ఎన్నికల సంఘం కుమ్మక్కయ్యాయని విమర్శించారు. తాను నిజాలు మాట్లాడుతుంటే బిజెపి జీర్ణించుకోలేక పోతోందని చెప్పారు. తాను పూర్తి ఆధారాలతోనే ఓట్ల చోరి గురించి మాట్లాడుతున్నానని అన్నారు. ఉత్తరప్రదేశ్, హర్యానాలో పలు చోట్ల 'ఓట్ చోరీ' జరిగిందన్నారు. ఎన్నికల సిసి ఫుటేజ్‌ను ధ్వంసం చేశారని చెప్పారు. తాను లేవనెత్తిన ప్రశ్నలకు ఇసి ఎందుకు సమాధానం ఇవ్వడం లేదన్నారు.

మూడు ప్రశ్నలు

ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి రాహుల్ గాంధీ మూడు ప్రశ్నలు వేశారు. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది. దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా..? ఎస్ఐఆర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న వేళ ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించ డానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..? ఇసి నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా కనిపిస్తున్నాయి ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు ప్రభుత్వం చేపడుతుందా? అని ప్రశ్నించిన ఆయన, ఆ ప్రశ్నలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.

'ఓటు చోరి కాదు %ూ%దోపిడీ': అఖిలేష్ యాదవ్

ఎస్పి ఎంపి అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ, అధికార బిజెపి ఎన్నికల ప్రక్రియలను తారుమారు చేస్తోందని విమర్శించారు. "ఓటు చోరి ఓటు దోపిడీగా మారిపోయింది" అని పేర్కొన్నారు. రాంపూర్ లోక్‌సభ ఉప ఎన్నికను ఉటంకిస్తూ, పోలీసులు ప్రజలను ఓటు వేయకుండా అడ్డుకు న్నారని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా ఉంటేనే సంస్కరణలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. పపర్ బ్యాలెట్‌కు తిరిగి రావాలని ఆయన పిలుపునిచ్చారు. జర్మనీ, యుఎస్ వంటి దేశాలు ఇప్పటికీ వాటిపై ఆధారపడుతున్నాయని పేర్కొన్నారు. న్యాయమైన ఎన్నికలు జరిగితే, బిజెపి "ఒక్క సీటు కూడా గెలవదు" అని ఆయన అన్నారు.

ఒత్తిడితోనే బిఎల్‌ఒల ఆత్మహత్యలు

బిఎల్‌ఒల ఆత్మహత్యలు, అనారోగ్యాలు ఎస్ఐఆర్ ఒత్తిడితో ముడిపడి ఉన్నాయని టిఎంసి ఎంపి కళ్యాణ్ బెనర్జీ అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కారణంగా బూత్ లెవల్ ఆఫీసర్ల (బిఎల్‌ఒల)పై తీవ్ర పని ఒత్తిడి ఉందని ఆయన చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లో చాలా మంది బిఎల్‌ఒలు అనారోగ్యానికి గురయ్యారని, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పారు. ఆర్జేడి ఎంపి అభరు కుమార్ సిన్హా మాట్లాడుతూ బీహార్‌లో పరివార్, రాజకీయాల గురించి ప్రశ్నించారు. బీహార్‌లో ఎన్నికల వ్యవస్థ ముప్పులో ఉందని ఆయన అన్నారు. ఒక కళాశాల సమీపంలో వివిప్యాట్ స్లిప్పులు దొరికిన అంశాన్ని ఆయన ప్రశ్నించారు. శివసేన (యుబిటి) ఎంపి అనిల్ దేశారు, ఎన్‌సిపి (ఎస్‌పి) సుప్రియా సులే ఇద్దరూ మహారాష్ట్రలో ఎన్నికల సమయంలో సమస్యల గురించి లేవనెత్తారు

ఎస్ఐఆర్ మొదటిసారి కాదు : అర్జున్ రామ్ మేఘవాల్

కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ మాట్లాడుతూ దేశంలో ఎస్ఐఆర్ అమలు చేయడం ఇదే మొదటిసారి కాదని అన్నారు. ఇది గతంలో కూడా జరిగిందని అన్నారు. సమానత్వం ఎస్ఐఆర్ కి ఆధారమని, అదే ప్రాథమిక సూత్రమని అన్నారు. పేపర్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలి పేపర్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించాలవైసిపి ఎంపి మిథున్ రెడ్డి డిమాండ్ చేశారు. అందరికీ సౌకర్యంగా . అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, వెబ్ కాస్టింగ్ అన్ని పార్టీలకు అందు బాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. ఇవిఎంలు హాక్ చేయొచ్చని ఎలన్ మాస్క్ సహా అనేక మంది నిపుణులు అంటున్నారని, అభివద్ధి చెందిన దేశాలు సైతం బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తున్నాయని అన్నారు. అందుకే పేపర్ బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహిస్తే అనుమానాలు తొలగిపోతాయని అన్నారు.

# శాస్త్రీయ విద్య ద్వారానే సమ సమాజం నిర్మాణం

**పీ డీ ఎస్ యూ నల్లగొండ జిల్లా 23వ మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి శ్రీకాంత్**




నల్గొండ ఆర్సీ, డిసెంబర్ 9,తరంగాలు :మానవీయ విలువలతో కూడిన వ్యవస్థ ను నిర్మించాలంటే శాస్త్రీయ విద్య ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి శ్రీకాంత్ అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్. యూ) నల్లగొండ జిల్లా 23వ మహాసభ పిడిఎస్ యూ జిల్లా కార్యదర్శి పోలె పవన్ అధ్యక్షతన నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో విజయవంతంగా జరిగింది. పీడీ ఎస్ యూ జిల్లా మహాసభ సందర్బంగా నల్లగొండ పట్టణంలో దేవరకొండ రోడ్ నుండి ప్రకాశం బజారు మీదుగా శ్రామిక భవన్ వరకు విద్యార్థి ప్రదర్శన జరిగింది. బిగి పిడికిలి అరుణ పతాకాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వి శ్రీకాంత్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మహాసభ ను టీ.పీ.టీ.ఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి ప్రారంభించి మాట్లాడగా ముఖ్య అతిథి గా పిడిఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. వి శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ...అనేక అసమానతలకు కారణమైన అశాస్త్రీయ విద్యను ద్వాంసం చేసి శాస్త్రీయ విద్యను నెలకొల్పడమే పీ డీ ఎస్ యూ లక్ష్యం అని అన్నారు. సమాజంలో కుళ్ళి కంపుకొడుతున్న దోపిడీ వ్యవస్థను బూర్జవా విద్య వ్యవస్థ పెంచిపోసించిందని అన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థకు సేవ చేసే బానిసలను తయారు చేయడమే నేటి విద్యావ్యవస్థ తీరు అని అన్నారు. భారత పాలకులు 77 ఏండ్లుగా విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, విదానాలపై విద్యార్థులు బలమైన పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. టీపీటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి పన్నాల గోపాల్ రెడ్డి, పీడీ ఎస్ యూ జిల్లా ఇంచార్జి ఇందూరు సాగర్, అఖిల భారత రైతు -కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జ్వాల వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, పి.వో.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, పీ. వై ఎల్ జిల్లా కార్యదర్శి బి. వి చారి తదితరులు మాట్లాడుతూ.. సమాజ మార్పులో విద్య కీలకం అని, నేటి పాలకులు విద్యను అందించే బాధ్యతను విస్మరించారని అన్నారు. విద్యార్థులకు రియాంబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయి విడుదల చేయకుండా విద్యార్థుల ఉన్నత చదువులకు ఆటంకం కాలిగిస్తున్నారని అన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ బకాయిలు నెలల తరబడి పెండింగ్ లో ఉంచి, పౌష్టికహారం అందించలేక పోతున్నారని అన్నారు. సొంత భవనాలు నిర్మించకుండా వేల కోట్ల రూపాయలు ప్రైవేట్ కు కట్టబేడుతున్నారని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలను సామాన్యులకు అందన్నత దూరం చేస్తున్నారని ఇద్దేవాచేశారు. రాష్ట్ర%శీ%లో, దేశంలో నిరుద్యోగం, ఆకలి, పేదరికం, దారిద్ర్యం పెరిగి పోయిందని మండిపడ్డారు. రోజురోజుకి రూపాయి విలువ పడిపోతుందని అన్నారు. పీడీ ఎస్ యూ సంస్థ పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్నదని, విద్యార్థుల కు ప్రశ్నించే రాజకీయ, సామజిక చైతన్యం అందిస్తుందని అన్నారు. కుల మత రహిత సమాజం కోసం ఉద్యమిస్తుందని తెలిపారు. దోపిడీ అంతరాలు లేని సమాజం కోసం జరిగే పోరాటాలలో విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో పీ డీ ఎస్ యూ నాయకులు కామల్ల సంజయ్, ఇందూరు లోకేష్, సిలువేరు అజిత్, అంబటి శ్రీనాద్,ఇరిగి సంతోష్, పివైఎల్ జిల్లా అధ్యక్షులు మామిడోజు వెంకటేశ్వర్లు, పిట్టల అనిల్, పిడియస్ యూ పట్టణ నాయకులు మహేష్ బాబు, శివ,బన్నీ,ఆర్. కృష్ణ,రాజు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

**ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్**

కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి డిసెంబర్.09, తరంగాలు:స్థానిక సంస్థల్లో భాగంగా జరుగుతున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికీ బాటలు వేయాలని ఎమ్మెల్యే డా. మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు భూక్యా ఉమా మురళీ నాయక్ పిలుపునిచ్చారు.మంగళవారంమహబూబాబాద్ నియోజక వర్గ వ్యాప్తంగా చివరి రోజు ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. కేసముద్రం మండలంలోని పీక్ల తండా, కోరుకొండపల్లి గ్రామాల్లో విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షురాలు మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వం లో ఎంతో మంది పేదలకు అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత మన ప్రజా ప్రభుత్వానిదేనని అన్నారు. గత 10 ఏళ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదని, కనీసం ఒక్క కుటుంబానికైన రేషన్ కార్డ్ ఇచ్చిందా, సంక్షేమ పథకాల పేరిట పేదలను మోసం చేసి కేవలం గత ప్రభుత్వ నాయకులు మాత్రమే జేబులు నింపుకున్నారు తప్ప పేదలకు ఇవ్వలేదు అని ఈ సందర్భంగా అన్నారు.మన ప్రజా ప్రభుత్వం లో ఎంతో మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ,ఉచిత విద్యుత్,మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు,పేదలకు కడుపు నిండా తినడానికి సన్నబియం అంతేకాకుండా అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించిన మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి ప్రజలు పట్టం కట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించి గ్రామాల అభివృద్ధికి పట్టం కట్టాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఆర్టిఏ సభ్యులు రావుల మురళీ, ఆయా గ్రామాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నన్ను ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి బోడ వీరన్న



కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి,డిసెంబర్. 09, తరంగాలు: కేసముద్రం మండలం లోని బోడ మంచ్యా తండ గ్రామ సర్పంచ్ బరిలో గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా యువకుడు బోడ వీరన్న బిఆర్ఎస్ మద్దతుతో నామినేషన్ వేసి సర్పంచ్ గా పోటీ చేస్తున్నారు.తను ఈ సందర్భంగా మాట్లాడుతూ... నన్ను గెలిపిస్తే గ్రామా నికి చేయాల్సిన అభివృద్ధితోపాటు, గ్రామంలో ఉన్న సమస్యలను తీర్చే దిశగా పనిచేస్తానని, ప్రజల సంక్షేమానికి ఎల్లవేళలా పాటు పడతానని, గ్రామానికి ఒక పాలేరుగా పనిచేస్తానని తెలుపుతూ తనను ఆశీర్వదించి తన బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరుకున్నారు.

## ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు శివకుమార్ నాయుడు**



హనుమకొండ ప్రతినిధి,9 డిసెంబర్,తరంగాలు: గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని గ్రామపంచాయతీ ఎన్నికల హనుమకొండ జిల్లా సాధారణ పరిశీలకులు శివకుమార్ నాయుడు అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో మొదటి విడత మండలాల్లో మూడో ర్యాండమైజేషన్ పూర్తి చేసిన అనంతరం కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులతో కలసి ఎన్నికల పరిశీలకులు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ ఈనెల 11న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించే భీమదేవరపల్లి ఎల్కతుర్తి కమలాపూర్ మండలాల్లో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను పూర్తి చేసామని తెలిపారు. ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను ఆర్వోలు వెళ్లి పర్యవేక్షించాలని ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇతర పోలింగ్ సామగ్రిని ఇప్పటికే ఆయా మండల కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఈ మూడు మండలాలకు సెలవు దినంగా ప్రకటించినట్లు పేర్కొన్నారు. బ్యాలెట్ పేపర్ తనిఖీ చేయాలని ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లకు ఆదేశించినట్లు తెలిపారు. ఎన్నికల సామగ్రి, ఏర్పాట్లును పరిశీలించి వాటి నివేదికను అందజేయాలని అధికారులకు తెలియజేశామని సమావేశంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడుకు వివరించారు. అనంతరం జిల్లా ఎన్నికల పరిశీలకులు శివకుమార్ నాయుడు మాట్లాడుతూ సర్పంచ్, వార్డు స్థానాలకు సంబంధించి ప్రతి వార్డు బ్యాలెట్ పేపర్ ను తనిఖీ చేయాలని సూచించారు. బ్యాలెట్ పేపర్లు సరిగా ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని అన్నారు. ఎన్నికల సామగ్రి, సిబ్బంది తరలింపునకు సరిపోను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లను చేయాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండ చర్యలు చేపట్టాలని, పోలింగ్ అనంతరం కౌంటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో రవి, ఇతర అధికారులు పాల్గొన్నారు

# పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**- మామునూరు ఏసిపి ఎన్.వెంకటేష్**

పర్వతగిరి, తరంగాలు (డిసెంబర్ 9): గురువారం రోజు జరగబోయే సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రజలు తమ ఓటు హక్కు స్వచ్ఛందంగా వినియోగించుకునే విధంగా,వారికి ధైర్యం పెంపొందించడానికి,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండడానికి,మండలంలోని పర్వతగిరి, కల్లెడ,చింత నెక్కొండ, ఏనుగల్లు గ్రామాలలో మామునూరు ఏసిపి ఎన్.వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఇందులో పర్వతగిరి సీఐ బి.రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్, సంగెం ఎస్సై వంశీకృష్ణ,అయినవోలు ఎస్సై శ్రీనివాస్ మరియు సర్కిల్ సిబ్బంది, 25 మంది పోలీస్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



## హన్మకొండ కలెక్టరేట్‌లో

# ఘనంగా తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

**విగ్రహావిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హన్మకొండ ప్రతినిధి, 9 డిసెంబర్, తరంగాలు: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. విగ్రహావిష్కరణ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతంతో కలెక్టరేట్ ప్రాంగణం మార్మోగింది. కలెక్టరేట్ ను సందర్శించే ప్రజలకు, అధికారులకు ఈ విగ్రహం ప్రేరణగా నిలుస్తోంది. తెలంగాణ గౌరవం, సాంప్రదాయాలు, సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై. వి. గణేష్, డిఆర్డివో మేన శ్రీను, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, డిటిఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.





**యూరియా పంపిణీని పరిశీలించిన**

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



సంగెం,9 డిసెంబర్,తరంగాలు:సంగెం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్‌లో జరుగుతున్న యూరియా పంపిణీను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు.తనిఖీ సందర్భంగా అక్కడి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, యూరియా ధరలపై వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. దీనిపై రైతులు స్పందిస్తూ, సర్కార్ నిర్ణయించిన ఎమ్మార్పీ ధరకే యూరియా అందుబాటులో ఉందని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. డాక్టర్ సత్య శారద అధికారులు దుకాణ నిర్వాహకులకు సూచిస్తూ యూరియా పంపిణీ సమయంలో రైతులకు ఇవ్వబడే 'పంటల ఆరోగ్య దీపిక' కార్డుల్లో అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేయాలని టోకెన్ విధానంలో పారదర్శకంగా ఎరువుల పంపిణీ చేయాలని అన్నారు.ఎవరైనా అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే, రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు, సెంటర్ సిబ్బంది మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

# ఊరు అభివృద్ధి కావాలో, ఆగం కావాలో ప్రజలు ఆలోచించాలి







**గ్రామంలో అభివృద్ధి**
**జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం**
**సన్న బియ్యంతో పేదవాళ్ల కడుపు**
**నింపుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం**
**కాంగ్రెస్ పార్టీ బలపరిచిన**
**అభ్యర్థికి ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లే**

వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేసి ఊరును బాగు చేసుకుంటారో.... వేరే వాళ్లకు ఓటు వేసి ఊరును ఆగం చేసుకుంటారో ప్రజలు ఆలోచించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.స్థానిక సంస్థలు ఎన్నికలలో చివరి రోజు హెూరా హెూరీగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని బండౌతపురం, దివిటీపల్లి, రామారం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగాకాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామాల అభివృద్ధికి మాటలు వేయాలని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రజలను కోరారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యంతో పేద ప్రజల కడుపు నింపుతుందని తెలిపారు. గత ప్రభుత్వ 10ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్



కార్డులు ఇచ్చిందని అన్నారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఇందిరమ్మ చీరలు అందిస్తుందని తెలిపారు.

**బండౌతపురం గ్రామాన్ని**
**పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే బాధ్యత నాది...**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బత్తిని దశరథం ను గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపిస్తే మరింత అభివృద్ధికి గ్రామం ముందడుకు వేస్తుంది. అలాగే గ్రామంలోని శివాలయం మరియు ప్రభుత్వ పాఠశాల అభివృధికి అదనపు తరగతి గదులు, గ్రామం నుంచి నలుమూలకు వెళ్లే అందుకు రోడ్డు, యాదవ, ఎస్సీ, కమ్యూనిటీ హాల్, గ్రామంలో పలు బోర్లు అన్ని వేయించి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మీరు అదనంగా 50 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తా, రేషన్ కార్డులు, 18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి. ఇక్కడ ఈ గ్రామంలో పోటీ ఎవరికి బీసీ బిడ్డ మరియు దొరలకు పోటీ గ్రామ ప్రజలు గమనించి అందరూ బీసీ బిడ్డ దశరథం ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**దివిటీపల్లె గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా....**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కర్క నరసింహరెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని, ఇటీవలే మీకు గత 10సం.1కోటి 50 లక్షల రూపాయలతో బిటి రోడ్డు కల సాకారం చేసిన మళ్లీ గ్రామానికి 50 లక్షలతో అభివృద్ధి పనులు జరుగుతున్న మలిదశ లో 30 ఇందిరమ్మ ఇల్లు కేటాయించేందుకు కృషి చేస్తా. నా అసెంబ్లీ ఎన్నికల్లో మీరు భారీ మెజారిటీతో గెలిపించినందుకు నా యొక్క ధన్యవాదములు అని తెలిపారు.18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి నరసింహారెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**రామారం గ్రామ అభివృద్ధికి**
**నా వంతు సహాయ సహకారాలు అందజేస్తా...**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బెల్లపు ఎల్లమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి గ్రామ ప్రజలకు అదనంగా 50 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తా, రేషన్ కార్డులు, 18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎల్లమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అయూబ్, వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు మైస సురేష్,వర్ధన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయి కుమార్,ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్,ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నా





# మూర్ఖులకు అభివృద్ధి పనులు కనిపించవు ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జఫర్గడ్ ప్రతినిధి, డిసెంబర్ 9,(తరంగాలు): మండలంలోని కునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గెలుపించాలని కోరుతూ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కునూరులో రాజయ్యకు మొహం చెల్లకనే వేరే వాళ్ళను పంపించడాని విమర్శించారు. వచ్చిన వ్యక్తి కడియం శ్రీహరి ఎం చేశాడు అంటున్నాడు మూరు?లకు గ్రామంలో జరిగిన అభివృద్ధి కనిపించదని అన్నారు. కునూరు గ్రామం అభివృద్ధి చెందింది అంటే అది కడియం శ్రీహరి ద్వారానే జరిగిందని తెలిపారు. కునూరు గ్రామానికి నాలుగు వైపులా బిటీ రోడ్లు వచ్చాయంటే కడియం శ్రీహరి వల్లనే వచ్చాయని కునూర్ లో ఓటు అడిగే హక్కు ఒక్క కడియం శ్రీహరికే ఉందని తెలిపారు. అధికారంలో ఉన్ననాడు ఎవరిని ఎలా మోసం చేయాలి, పనులు అమ్ముకోవాలి, పదవులు అమ్ముకోవాలి, పథకాలు అమ్ముకోవాలనే చూశారని అన్నారు. గతంలో రాజయ్యతో కలిసి కునూరుకు వచ్చినప్పుడు మహిళలు చెప్పులు, చీపుర్లతో తిరగబడ్డారాని అప్పుడు నేను మహిళలకు సర్ధిచెప్పి ఆపానని అన్నారు. గీకుడు, గోకుడు అలవాటు నాకు లేదని, 30ఏళ్లుగా నీతి, నిజాయితీతో పని చేస్తున్నాని వెల్లడించారు. మాయ మాటలు మాట్లాడటంలో, మోసం చేయడంలో దిట్టలని, చేతకాని, చావలేని వాళ్ళు, దళిత బందులో పైసలు తీసుకున్న వాళ్ళు చాలా మాటలు మాట్లాడుతారని వాళ్ళ మాటలు నమ్మి మోసపోవద్దని



సూచించారు. కునూరు గ్రామం అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కాటం దేవేంద్రను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. త్వరలోనే గ్రామంలో పాల కేంద్రం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి, వార్డ్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రం సర్కిల్ పరిధిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**కేసముద్రం సర్కిల్ సిఐ సత్యనారాయణ**



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,డిసెంబర్.09, తరంగాలు:తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు కేసముద్రం సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో కేసముద్రం సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో కవాతు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూకేసముద్రం సర్కిల్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలలో నెల్లికుదురు మండలం ఆలేరు, ఇనుగుర్తి మండలం,గ్రామం, కేసముద్రం మండలం ఉప్పరపల్లి, కాట్రపల్లి గ్రామాలలో సర్కిల్ ఫోర్స్, క్యూఆర్టితో ఓటర్లలో విశ్వాసం పెంపొందించడానికి,ఇబ్బందులను సృష్టించేవారికి హెచ్చరికగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందనీ సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై క్రాంతి కిరణ్, రమేష్ బాబు,కర్ణాకర్, నరేష్,పోలీస్ కానిస్టేబుళ్లులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ పడకల్ సర్పంచ్ అభ్యర్థి గెలిపించండి గ్రామ అభివృద్ధికి బాటలు వేయండి



కల్వకుర్తి డిసెంబర్ 9 తరంగాలు ప్రతినిధితలకొండపల్లి మండలం పడకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి డోకూరి సునీత ఇంటింటి ప్రచార ర్యాలీ ఒక విజయ ర్యాలీల తలపించింది. పడకల్ గ్రామంనుండివందలాదిమంది సర్పంచ్ అభ్యర్థి అయినా డోకూరి సునీతకు జేజేలు చెబుతూ భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన డోకూరి సునీతను గెలిపించుకుంటామని కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీతోనే తమ గ్రామ అభివృద్ధి జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున గ్రామంలో కూడా పార్టీ బలపరిచిన అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం అంటున్న పడకల్ గ్రామ ప్రజలు.ఈ సందర్భంగా పడకల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి డోకూరి సునీత మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పెన్షన్లు. ఇందిరమ్మ ఇల్లు. సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తానని కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా నిరుపేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని పేదలకు అందుతున్నాయని షాదీ ముబారక్.కళ్యాణ లక్ష్మి.ఇందిరమ్మ ఇండ్లు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మహిళా శక్తి ద్వారా రుణాలు ఇచ్చి ప్రతి రంగంలో ప్రోత్సహించడం మహిళలకు ఉపాధి కల్పించడం అలాగే గ్రామంలో సి.సి రోడ్లు.అండర్ గ్రౌండ్ డ్రైనేజ్. ఎన్నో అభివృద్ధి పనులు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేయించడం జరుగుతుందని ఆయన సహకారంతో పడకల్ గ్రామాన్ని అన్ని గ్రామాలకు కెల్లా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే బాధ్యతగా ముందుకెళ్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పడకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ సెంటర్ ను సందర్శించిన అనితా రెడ్డి



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు : అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, సివిల్ సప్లయ్ డిపార్ట్మెంట్ కమిటీ మెంబర్ మరియు కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి భీమారం లోని అంగన్వాడీ సెంటర్ను సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలతో, గర్భినీ స్త్రీలు, బాలింతలతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ఎలా ఉంది, ప్రతి రోజు గుడ్లు పౌష్టికాహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు చక్కని ఆట పాటలతో కూడిన విజ్ఞానం అందించాలని, ముఖ్యంగా గర్భము ధరించిన మహిళలు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో తెలియజేయాలని, పిల్లలకు వాక్సినేషన్స్ వేయిస్తున్నారో లేదో తెలుసుకోవాలని అంగన్వాడీ టీచర్ మరియు ఆయమ్మకు డాక్టర్ అనితా రెడ్డి చెప్పారు.డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ ఇదివరకు ఉమ్మడి కుటుంబాలు ఉండేవని అప్పుడు కుటుంబ పెద్దలు గర్భము దాల్చినప్పుడు, బాలింతలకు, చిన్న పిల్లలకు తీసికోవలసిన జాగ్రత్తలు తెలియజేసేవారని, ఇప్పుడు భార్య భర్తలే ఉండడం,చిన్న కుటుంబాలే అవడంతో సరి అయిన జాగ్రత్తలు తీసుకోవడం లేదని, గర్భము పోవడం, పిల్లలు సరి అయిన బరువుతో పుట్టక పోవడం, పౌష్టికాహార లోపంతో పుట్టడం జరుగు తుందని, అలా అవకుండా ఉండటానికి వీటిని నివారించడానికి అంగన్వాడీ టీచర్ సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని వాటిని వినియోగించుకోవాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. పిల్లలు చక్కగా పాటలు పాడి వినిపించారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్, ఆయమ్మ, తల్లి, పిల్లలు పాల్గొన్నారు.

## పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**సంగెం, గీసుగొండ జెడ్పిహెచ్ఎస్ లో**
**పీ.ఓ.లకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను పరిశీలించిన కలెక్టర్**





వరంగల్/సంగెం: 9 డిసెంబర్, తరంగాలు :ఎన్నికల్లో ఎంతో ప్రాధాన్యత గల పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.మంగళవారంసంగెం, గీసుగొండ జెడ్పిహెచ్ఎస్ లో జిల్లాలో రెండవ విడత లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతులను కలెక్టర్ పరిశీలించి విధులకు సంబంధించి కీలకమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని సూచించారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నియమ నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రమేష్, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, ఎం పిఓలు, మాస్టర్ ట్రైనర్, పిఓ లు తదితరుల పాల్గొన్నారు

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI . TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper



# గ్రామ ప్రగతి కోసం నిస్వార్థంగా పనిచేసే వారికి ఓటు వేయాలి

**మీరు వేసే ఓటు గ్రామ అభివృద్ధికి బాటలు కావాలి**

**అందుకే కౌడగాని సునీత రాజేష్ ఖన్నా కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**కొత్తపల్లి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు : గ్రామ ప్రగతి కోసం నిస్వార్థంగా పనిచేసేదెవరో ఆలోచించి.. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొత్తపల్లి గ్రామ ప్రజలు ఓటేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విజ్ఞప్తి చేశారు.మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కౌడగాని సునిత రాజేష్ ఖన్నా గెలుపు కోసం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విస్తృత ప్రచారం





నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ కౌడగాని సునీత - రాజేష్ కన్నాను భారీ మెజారిటీతో గెలిపిస్తే ఈ ఊరు బాగుపడుతుంది.మీ మంచిలో చెడులో గ్రామ ప్రజలకు అండగా ఆసరాగా ఉంటారు. గ్రామంలో కౌడగాని కుటుంబం నుంచి 7 ఎకరాలను బీసీ, ఎస్సీ లకు ఇంటి స్థలాలు ఇచ్చిన ఘనత వారిది.మీ అభ్యర్థి సునిత చదువుకున్న వ్యక్తి మంచి ఆలోచనతో గ్రామ అభివృద్ధికి తోడ్పాటు చేస్తుంది. మీ గ్రామంలో మలి దశలో 50 ఇందిరమ్మ ఇల్లు కేటాయించేందుకు కృషి చేస్తా. నా అసెంబ్లీ ఎన్నికల్లో మీరు భారీ మెజారిటీతో గెలిపించినందుకు నా యొక్క ధన్యవాదములు అని తెలిపారు.18 సం. నుంచి పండు ముసలి వరకు ఇందిరమ్మ చీరలు, గ్రామాల్లో నూతన పింఛన్లు, మహిళమణులకు తర్వలోనే 2500, గత ప్రభుత్వం ఒక డబుల్ బెడ్ ఇల్లు ఇవ్వలేదు కానీ నేడు ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు



వచ్చాయి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి సునీత ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ కౌడగాని కవిత రాంబాబు,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు తూల్ల రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారుల







# విద్యార్థి ఉద్యమకారుడు గడ్డం నాగార్జున గెలుపు తథ్యం

**కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించండి గడ్డం నాగార్జున**

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, డిసెంబర్. %ా%9, తరంగాలు :ఒక బీసీ బిడ్డగా, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడిగా, విద్యార్థి ఉద్యమ కారుడిగా, సంఘసేవకర్తగా,అనేక కార్యక్రమాలు చేసి ,ప్రజల మన్నలను పొంది వార్ వన్ సైడ్ చేయబోతున్నానని అన్నారు కాట్రపల్లి సర్పంచ్ బరిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థిగడ్డం నాగార్జున. రాజకీయాలను అడ్డుపెట్టుకొని ,సొమ్ము చేసుకునే ప్రస్తుత రోజుల్లో.. నిస్వార్థంగా సేవలు చేస్తూ ,ఎటువంటి కష్టం వచ్చినా..ప్రజలకు, విద్యార్థులకు,అండగా నిలుస్తూ ..అన్నా అంటే నేనున్నా అంటూ బాసటగా నిలుస్తున్న ,నాగార్జున అను నాకు పెద్ద ఎత్తున మద్దతు పలికి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆశా భావం వ్యక్తం చేస్తున్నానని అన్నారు.ఇప్పటికే గడ్డం నాగార్జున విజయం ఖాయమని విశ్వసనీయ వర్గాల సమాచారం.ఒక చదువుకున్న వ్యక్తిగా ,సమస్యల పట్ల అవగాహన,పేదలకు అండగా ఉండాలని దృఢ సంకల్పంతో సమస్యలను ఏ విధంగా



పరిష్కరించాలని అవగాహన ఉన్న వ్యక్తిగా ..గ్రామానికి ప్రథమ పౌరుడు గా నాగార్జున అర్హుడని గ్రామస్తుల అభిప్రాయం.ఇప్పటికే గ్రామంలో నవతరం రావాలని కోరుకుంటున్న శుభ పరిణామములో, నాగార్జున నామినేషన్ అందర్నీ ఆనందానికి గురి చేసింది.ఇలాంటి దమ్మున్న లీడర్ ప్రజల్లో ఉంటే ఎటువంటి సమస్య అయినా త్వరగా పూర్తవుతుందని.. ప్రజలు చర్చించు కుంటున్నారు ఓటు వేసే ప్రక్రియ మాత్రమే బాకీ ఉంది.11 వ తారీకు నాగర్జునకు ప్రతి ఒక్కరూ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ,గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న పనులు చేపిస్తాడని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యల మీద అవగాహన లేని,ఏ రోజు కూడా ప్రజల మధ్య తిరగని,కేవలం వారి వ్యక్తిగత స్వార్థం కోసం,డబ్బు లాభాపేక్ష కోసం,సమాజంలో పేరు కోసం వస్తున్న దొంగలను నమ్మరని గ్రామంలో చర్చించుకోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రజల మద్దతుతో బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గడ్డం నాగార్జున మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు చర్చించుకుని మన కాట్రపల్లి ముద్దుబిడ్డ ,రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నందున సంతోషిస్తూ నా గుర్తు కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు

## ఎమ్మెల్యేగా రెండేళ్లు పూర్తి



వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేత కేక్ కట్ చేయించిన కాంగ్రెస్ శ్రేణులువర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు : వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులుగా కేఆర్ నాగరాజు గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి మంగళవారం నాటికి రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో, స్థానిక సర్పంచ్ ఎన్నికల ప్రచార సభలో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ"రెండు సంవత్సరాల క్రితం ఇల్లంద గ్రామంలోనే మా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాము.మళ్లీ ఇదే గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి ఎద్దు సత్యనారాయణ గెలుపు కోసం ప్రచారంలో పాల్గొంటూ, మీ అందరి అపారమైన అభిమానంతో రెండేళ్లు ప్రజాసేవ చేయగలిగాను. అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ఉన్నాను అని పేర్కొన్నారు.ప్రజలకు నిజమైన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, మరో పది సంవత్సరాల పాటు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో సుస్థిరంగా కొనసాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి ఎద్దు సత్యనారాయణ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అయూబ్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్రావు, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, సీనియర్ నాయకులు మహమ్మద్ చోటు, శ్రీపాద శ్రీపాది సతీష్,పార్టీ జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.



## పోలీస్ అధికారి ఉపాధ్యాయుడైన వేళా



హన్మకొండ ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు : పోలీసు అధికారి ఉపాధ్యాయుడిగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించారు.మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను మడికొండ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పెగడ రాజ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుచున్న పిల్లలతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు సోషల్ సబ్జెక్టులోని ఆహార భద్రత అను పాఠ్యంశమును భోదించారు. విధి నిర్వహణలో 24 గంటల నిమిత్తమై ఉండే అధికారి పాఠ్యాంశాన్ని బోధించడంతో పిల్లలు సంతోషంగా శ్రద్దగా పాఠాలు విన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం, పోలీస్ సిబ్బంది విద్యార్థులు ఉన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ 79 వ జన్మదిన వేడుకలు


కేసముద్రం, మహబూబాబాద్ ప్రతినిధి డిసెంబర్ 9 తరంగాలు:కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కలని సహకారం చేసిన రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల ఆకాంక్షను, ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కోరికను, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకీ రుణపడి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బండారు గోపమ్మ-దయాకర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, తండా వెంకటేశ్వర్లు, ఏటురోజు సత్యం,తండా



సంపత్, పలుస వెంకన్న, పలుస రాకేష్,నలగుర్తి ఉప్పలయ్య,కట్ల పాపయ్య,బండారు వేణు కార్తీక్,తోట అఖిల్, పరకాల కుమార్,ఎండీ రఫీ, హరి కృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉపాధ్యక్షులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, గ్రామ మహిళలు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**ఐనవోలు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బొల్లెపెల్లి మధుచంద్ర గౌడ్**



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు : గత పదేళ్ల నుంచి అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం పాలలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఐనవోలు కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బొల్లెపెల్లి మధుచంద్ర గౌడ్ అన్నారు.మంగళవారం చివరిరోజు ప్రచారంలో భాగంగా అయినవోలు గ్రామంలో గడపగడపకు వెళ్లి బ్యాలెట్ నమూనాను చూపిస్తూ... లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టెస్కబ్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు నాయకత్వంలో ఐనవోలు గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.


# గ్రామ అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

**సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ వన్నాల వెంకట రమణ**

వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు: గ్రామ అభివృద్ధి తోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట మండలం కట్రీయాల గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బిజేపీ బలపరిచిన అభ్యర్థి రాయపురం రమ్యకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ అభ్యర్థించారు. అనంతరం కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వొన్నాల వెంకటరమణ మాట్లాడుతూ 11వ తేదీ గురువారం నాడు మీరు వేసే ఓటు గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. విద్యావంతురాలైన బిజెపీ బలపరిచిన అభ్యర్థి రాయపురం రమ్య కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రజలను అభ్యర్థించారు.వారి వెంట బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట



రవి కుమార్,మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మ రావు, కొండేటి శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు మంజుల రెడ్డి, బీజేపీ నాయకులు తదితరులు



## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



వరంగల్ ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు : వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ చౌరస్తాలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి ఆధ్వర్యంలో సోనియా గాంధీ 79 జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనాల శ్రీహరి బీఆర్ఎస్, బిజెపి పార్టీల దిష్టి తలకుండా గుమ్మడికాయ తో సోనియా గాంధీ చిత్రపటానికి 79 సార్లు దిష్టి తీసిన అనంతరం కేకును కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్,మాగంటి శివ,సోలా విజయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుబ్బ అంజన్నను ఆశీర్వదించి గెలిపించండి

### దమ్మన్నపేట గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు : కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి దుబ్బ అంజయ్యను గెలిపిస్తే దమ్మన్నపేట గ్రామ అభివృద్ధికి అధిక నిధులు, సిసి రోడ్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. సర్పంచ్ గా అంజయ్య గెలిచిన వెంటనే అభివృధి పనులుకు ప్రత్యేక నిధులు ఇస్తానని తెలిపారు. అలాగే రెండో విడతలో 50 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. రాజకీయ విభేదాలు లేకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలనేదే నా ఆలోచన అని తెలిపారు. ఇప్పటికే దమ్మపేట గ్రామంలో దాదాపు పలు అభివృద్ధి పనులు చేసుకున్నామని, 25 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసుకున్నామని తెలిపారు.

**బీఆర్ఎస్ నాయకులకు**

**ఓట్లు అడిగే హక్కు లేదు :అబ్బిడి రాజిరెడ్డి**

అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలో పేద ప్రజలకు ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వని



బీఆర్ఎస్ నాయకులకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పిడి రాజిరెడ్డి అన్నారు. అధికారంలో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేయని మీరు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే మీరు అభివృద్ధి ఎలా చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అగ్రగమిగా నిలిపేందుకు కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, ఫ్రీ కరెంట్, దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ధాన్యానికి మద్దతు ధర, బోనస్ ఇస్తుందని వివరించారు. కాంగ్రెస్ తోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి దుబ్బ ఆంజయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ల కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, అయినవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట టౌన్ అధ్యక్షులు మైస సురేష్, మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయి కుమార్, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఇల్లంద గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తా

**బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు**

**గ్రామంలో ఎవరికి ఏ కష్టమొచ్చినా మీతో ఉండే సత్తన్నను గెలిపివ్వండి**

**కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే.. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చు**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వర్ధన్నపేట ప్రతినిధి, డిసెంబర్ 09,తరంగాలు : ఇల్లంద గ్రామాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని, బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని,గ్రామంలో ఎవరికి ఏ కష్టమొచ్చినా మీతో ఉండే సత్తన్నను గెలిపివ్వండి మీ అందరిని కంటికి రెప్పలా





కాపాడుకుంటానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎద్దు సత్యనారాయణ గెలుపు కోసం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ తో కలిసి ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లంద గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎద్దు సత్యనారాయణ ను గెలిపిస్తే అతి త్వరలో అంతర్గత రోడ్లు డ్రైనేజీ పూర్తి చేసి పంట పొలాలకు సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే 3నెలల్లో వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం చేస్తానని తెలిపారు. రెండో విడతాలో దాదాపు 80 ఇందిరమ్మ ఇల్లు ఇస్తానని తెలిపారు. యాదవ, గౌడ సంఘాల భవన నిర్మాణం మరియు స్మశాన వాటిక మౌలిక వసతులు గ్రామంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎద్దు సత్యనారాయణ ఉంగురం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇల్లంద గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,వర్ధన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయి కుమార్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్,సీనియర్ నాయకులు మహమ్మద్ చోటు,శ్రీపాధి సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



#### ఎస్ఓఎస్ చిల్డ్రన్ విలేజ్ లో

## బాల్య వివాహాల పై అవగాహన




భీమునిపట్నం డిసెంబర్ 09,తరంగాలు :భీమిలి ఎస్ఓఎస్ చిల్డ్రన్ విలేజ్ లో బాల్య వివహ ముక్తి భారత లో భాగంగా బాల్య వివాహ నిర్మూలనపై సంకల్ప ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బాలల సంరక్షణ అధికారి ( డిసిపిఓ ) కె.హరికృష? పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు నమోదైనట్లయితే వెంటనే చైల్డ్ మ్యారేజ్ ప్రొహిబిషన్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. అలాగే అమ్మాయిలకు 18 ఏళ్ల నిండాలని అబ్బాయిలకు 21 వకేళ్ళు నిండాలని అలా నిండకుండా పెళ్లి చేయడం బాల్యవాహం అవుతుందని ఇది చట్ట విరుద్ధం అని నేరమని సూచించారు. అలా జరిగితే పెళ్లి రద్దు చేసే అవకాశం ఉంటుందని అందులో పాల్గొనే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. బాల్యవాహం చేస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరిమానా వాటితోపాటు తల్లిదం డ్రులు పురోహితులు పెళ్లి హాలు మొదలగున వారిపై శిక్షలు పడతా యిని, అలాగే కమ్యూనిటీలో చాలామంది సాంప్రదాయాల ఆచారాల వల్ల, చట్టంపై అవగాహన లేకపోవడం వల్ల, పాఠశాల మధ్యలో చదువు మానివేయడం వల్ల, బంధువులు లేదా స్నేహితుల ఒత్తిడి వల్ల చిన్న వయసులోనే ప్రేమ సంబంధాల వల్ల చైల్డ్ మ్యారేజ్ ను జరుగుతుం డడం చూస్తున్నాము. అదేవిధంగా బాల్యవాహం వల్ల చదువు మధ్యలోనే ఆగిపోతుందని, ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని భవిష్యత్తుకు ప్రమాదం వాటిల్లుతుందని తెలియజేస్తూ ఈ సమస్య నివారించడానికి ప్రభుత్వం వారు ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ ను 2006 తీసుకురావడం జరిగింది. బాధ్యతని పిల్లల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని చిన్నారులు కలలు ఆశయాలు బాల్యవాహం ఆర్పిస్తుందని తెలియజేస్తూ బాల్యవాహాల్ని నిరోధించాలని మరియు మన పిల్లలకు ఆకాశమంత ఎత్తుకు ఎదగనిచ్చేలాగా అవకాశం ఇవ్వాలని తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం సూపర్ సక్సెస్.



**ఆనందపురం** డిసెంబర్ 09,తరంగాలు : ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశాఖ జిల్లా కమిటీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు పర్యవేక్షణలో మధురవాడ దగ్గర పి ఎమ్ పాలెం లో వున్న రాజ్ ఇంగ్లీష్ మీడియం అప్పర్ ప్రైమరీ స్కూల్ లో మహాత్మా గాంధీ క్యాన్సర్ హాస్పిటల్, శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్, మణిపాల్ హాస్పిటల్ మరియు వీ డెంటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. మహిళలకు ముఖద్వారా క్యాన్సర్ మరియు చాతిలో గడ్డలు కొరకు ప్రత్యేక పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కంటికి సంబంధించిన రెటీనా, శుక్లాలు పరీక్షలు ఉచితముగా నిర్వహించిరి. దంతాలకి సంబంధించిన క్యావీటీస్ పరీక్షలు మరియు బీపీ, షుగర్లు, ఇ సి జి, రక్త పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ మెగా క్యాంపులో వైద్య నిపుణులుచే సుమారు 300 మందికి పిల్లలకు మరియు వారి పేరెంట్స్ కు ఉచిత వైద్య సేవలు అందుంచారు. ఈ వైద్య సేవలో పాల్గొన్న మహిళలకు ప్రత్యేకంగా తప్పనిసరిగా ప్రతి మూడు సంవత్సరాలకి ఒక్కసారైనా ముఖద్వారా గరాశేయ క్యాన్సర్ కి సంబంధించిన టెస్టులు చేయించు కోవాల్సిందిగా విశాఖ జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు తెలియజేశారు.

## అల్లు వారి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ప్రదీప్ నాయుడు, సిరమ్మ

జామి డిసెంబర్ 09,తరంగాలు : గజపతినగరం నియోజకవర్గం జామి మండలం జామి గ్రామంలో అల్లు అవినాష్ వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కుమారుడు పుట్టిన రోజు వేడుకలకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అల్లుడు ప్రదీప్ నాయుడు , కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




**టెక్కలి** డిసెంబర్ 09,తరంగాలు : టెక్కలి ప్రెస్ క్లబ్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు పేర్కొన్నారు. మండలంలోని స్థానిక తొలిసురిపల్లి తోటలో ప్రెస్ క్లబ్ ( ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో మంగళవారం వనభోజన మహెూత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా

**: ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బెండి నర్సింగరావు**

ఏపీయూడబ్ల్యూజే మరియు ఐజేయు కార్యవర్గ నల్లి. ధర్మారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రెస్ క్లబ్ మరియు యూనియన్ బోలోపేతానికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని అన్నారు. జిల్లాలో యూనియన్ కి ప్రధానమైన మండలం టెక్కలి మండలం అని అన్నారు. జిల్లా నాయకులకు ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బెండి. నర్సింగరావు, ఉపాధ్యక్షులు గుంట. చంద్రశేఖర రావు, నర్సిపురం. శేఖర్, కార్యదర్శిగా జర్జన. రాంజీ, సహాయ కార్యదర్శులుగా చంద్ర, బగాది రామకృష్ణ, పోలాకి. తేజేశ్వరరావు, కోశాధిరిగా కూన. రమేష్, ఆర్గనైజేషన్ కార్యదర్శులుగా దుప్పల. శ్రీనివాసరావు, అట్టాడ శ్రీధర్, కార్యవర్గ సభ్యులు దుర్యోధన, పాపారావు, దవల వెంకటేష్, సంజయ్, భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా రాజేష్, కార్యదర్శిగా ఉదయ్ కుమార్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యన్. ఈశ్వరరావు, ఎంవి మల్లేశ్వరరావు, సనపల రమేష్, చైతన్య, కుంచు. చిన్నారావు, చౌదరి. సత్యనారాయణ, ఆర్టివి. నాయుడు, బాలు, వాసు, సీనియర్ పాత్రికేయులు ఎస్ విశ్వనాథం, సుంకు గోపీనాథ్, హనుమంతు రామరాజు, మరియు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## కుదిరితే రుక్మిణి.. లేదంటే భాగ్య శ్రీ..!

టాలీవుడ్ లో కొత్త భామల సందడి కనిపిస్తుంది. మొన్నటిదాకా స్టార్స్ గా ఉన్న హీరోయిన్స్ కాస్త వెనక్కి తగ్గగా అందరి చూపు ఈ కొత్త హీరోయిన్స్ వైపు మళ్లిటాలీవుడ్ లో కొత్త భామల సందడి కనిపిస్తుంది. మొన్నటిదాకా స్టార్స్ గా ఉన్న హీరోయిన్స్ కాస్త వెనక్కి తగ్గగా అందరి చూపు ఈ కొత్త హీరోయిన్స్ వైపు మళ్లింది. అందులో ముఖ్యంగా ఒక ఇద్దరి హీరోయిన్స్ గురించి సోషల్ మీడియాలో రెగ్యులర్ డిస్కషన్ జరుగుతుంది. ఇంతకీ ఎవరా ఇద్దరు అంటే ఒకరు భాగ్య శ్రీ బోర్స్ కాగా.. మరొకరు రుక్మిణి వసంత్. ఈ అందాల భామల ఇద్దరు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ అవుతున్నారుటాలీవుడ్ లో స్టార్ రేంజ్.కాంతారా చాప్టర్ 1 తో రుక్మిణి సౌత్ లో విపరీతమైన క్రేజ్ తెచ్చుకుంది. అది చాలదు అన్నట్టుగా అమ్మడు ఎన్ టీ ఆర్ నెక్స్ట్ సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది. తారక్ తో సినిమా అంటే టాలీవుడ్ లో స్టార్ రేంజ్ దక్కినట్టే లెక్క. రుక్మిణికి తెలుగు యూత్ లో ఉన్న ఫాలోయింగ్ చూసి దర్శక నిర్మాతలంతా ఆమె కోసం క్యూ కడుతున్నట్టు తెలుస్తుంది. రుక్మిణి కూడా టాలీవుడ్ లో తన సత్తా చాటేందుకు రెడీ అవుతుందిఇక భాగ్య శ్రీ బోర్స్ కూడా తెలుగు యువత మనసులు గెలిచింది. రీసెంట్ గా రాం తో ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాతో మెప్పించింది అమ్మడు. కెరీర్ లో ఒక్క సాలిడ్ హిట్ పడితే మాత్రం భాగ్య శ్రీకి తిరుగు ఉండదు. అందుకే నెక్స్ట్ పాన్ ఇండియా సినిమాలనే టార్గెట్ చేసుకుందని తెలుస్తుంది. భాగ్య శ్రీ ఖాతాలో ఒక భారీ హిట్ పడితే మాత్రం సౌత్ లో ఆమె టాప్ రేంజ్ కి వెళ్లే ఛాన్స్ ఉందని చెప్పొచ్చురుక్మిణి వసంత్, భాగ్య శ్రీ బోర్స్ ఎవరి బలాలు వారివి. కాకపోతే రుక్మిణి గ్లామర్ కన్నా తన నటనతో ఎక్కువ ఇంపాక్ట్ చూపిస్తుంది. ఐతే భాగ్య శ్రీ నుంచి ఆడియన్స్ గ్లామర్ షో కూడా ఆశిస్తున్నారు. అమ్మడు కూడా అందుకు రెడీ అన్నట్టుగానే ఉంది. తొలి సినిమా మిస్టర్ బచ్చన్ లోనే భాగ్య శ్రీ గ్లామర్ ఎటాక్ ఆడియన్స్ ని ఫిదా చేసిందిప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలని.సో ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా తెలుగులో వరుస సినిమాలు చేసి ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలని కోరుతున్నారు. భాగ్య శ్రీ నెక్స్ట్ అఖిల్ తో లెనిన్ సినిమా చేస్తుంది. రుక్మిణి వసంత్ ఎన్టీఆర్ తో డ్రాగన్ చేస్తుండగా ఆ నెక్స్ట్ కూడా స్టార్ సినిమాలు డిస్కషన్ జరుగుతున్నట్టు తెలుస్తుందిరుక్మిణి ఆల్రెడీ స్టార్స్ తో నటిస్తుంది కాబట్టి భాగ్య శ్రీతో పోలిస్తే కాస్త అడ్వాన్స్ గా ఉంది. ఐతే భాగ్య శ్రీ గ్లామర్ షో మాత్రం ఆడియన్స్ ని తెగ డిస్టర్బ్ చేస్తుంది. అమ్మడి ఖాతలో ఒక్క సూపర్ హిట్ పడినా భాగ్య శ్రీ రేంజ్ మారిపోతుందని చెప్పొచ్చు.

### హోటల్ గదిలో
## దెయ్యాన్ని చూసానన్న నటి



%ఈ ప్రపంచంలో దెయ్యాలు భూతాలు ఉన్నాయా? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం అంత సులువు కాదు. దేవుడు ఉన్నాడని నమ్మినప్పుడు దెయ్యం ఉందని కూడా నమ్మాలి అని అంటారు. చాలా మంది తాము ఆత్మలతో మాట్లాడాని, వాటిని చూసామని చెప్పినప్పుడు ఆశ్చర్యపోకుండా ఉండలేం. అధునాతన సాంకేతిక సమాజంలో ఇంకా ఇలాంటి నమ్మకాలు ఉన్నాయా? అని వ్యతిరేకించేవారు లేకపోలేదు.అయితే ఆత్మల విషయంలో చాలా మందికి అనుభవాలు ఉన్నాయి. సెలబ్రిటీలు, సామాన్యులలోను ఇలాంటి అనుభవాలు ఉన్నాయని బహిరంగంగా చెప్పిన వారిని చూసాం. ఇప్పుడు యంగ్ బ్యూటీ కృతి శెట్టి తాను ఉంటున్న హోటల్ గదిలో ఆత్మను చూసానని చెప్పడం ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం ఈ భామ కార్తీ కథానాయకుడిగా నలన్ కుమారస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న %-%వా వాతియార్%-% అనే తమిళ చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమా చిత్రీకరణ సమయంలో తనకు కేటాయించిన హోటల్ గదిలో దెయ్యాన్ని చూసానని కృతి శెట్టి తెలిపింది. ఇందులో జిప్సీ -స్పిరిట్ రీడర్ పాత్ర పోషిస్తోంది కృతి. షూటింగ్ ప్రారంభించడానికి ఒక రోజు ముందు తాను నిజంగా ఒక ఆత్మను చూశానని కృతి వెల్లడించింది!తమిళంలో బ్యాక్ టు బ్యాక్ మూడు పెద్ద రిలీజ్ ల కోసం వేచి చూస్తున్న కృ శెట్టి తాజా చిత్రం వా వాతియార్ గురించి మీడియాతో మాట్లాడింది. నేను నలన్ సర్ సినిమాలో జిప్సీ స్పిరిట్ రీడర్ పాత్రను పోషిస్తున్నాను. స్పిరిట్ రీడర్ అంటే ఆత్మలతో అనుసంధానమై ఉండే పాత్ర. అతీంద్రియ శక్తులపై సినిమా ఇది. ఇందులో నా పాత్ర మొత్తం సినిమాకే ప్రత్యేక వైబ్ ని తెస్తుంది. వింతైనది అయినా ఇలాంటి పాత్రను పోషించడం ఉత్సాహం నింపింది. నేను భారతీయ సినిమాలో అంతగా చూడని పాత్ర ఇది%--% అని కృతి తెలిపిందిమీరు ఆత్మలను నమ్ముతారా? అలాంటి అనుభవం ఎప్పుడైనా ఎదురయిందా? అని ప్రశ్నించగా, తాను ఆత్మలను నమ్ముతానని కృతి పేర్కొంది. ఎందుకంటే నేను తుళు. మేము మా పూర్వీకులను ప్రార్థిస్తాము. వారు ఎల్లప్పుడూ మన చుట్టూ ఉన్నారని, మా సంరక్షక దేవదూతల వలె మమ్మల్ని రక్షిస్తారని మేము నమ్ముతాము. కాబట్టి నేను ఖచ్చితంగా ఆత్మలను నమ్ముతాను అని చెప్పింది. నేను షూటింగుకు వెళ్లిన ముందు రోజు రాత్రి నాకు ఏదో అయింది. అది నాలో ఆత్మలపై మరింత నమ్మకం కలిగించింది. నా హోటల్ గదిలో ఒక ఆత్మను చూశాను. ఆరోజు అది చాలా వింతగా అనిపించింది. ఆ ఆత్మ నాకు సహాయం చేయడానికి వచ్చిందా లేదా నేను నేర్చుకుంటున్నప్పుడు.. పాత్రగా మారే ప్రక్రియలో ఏదో చేయడం వల్ల వచ్చిందా? అనేది నాకు కచ్చితంగా తెలియదు%--% అని చెప్పిందినేను ఆత్మ ముఖాన్ని చూడలేదు కానీ, శరీరాన్ని చూసాను. ఆ వ్యక్తిని చూసాను. లైట్ ఆన్ చేసినప్పుడు, ఒక పెద్ద శబ్దం వచ్చింది. ఇది ఏదో అతీంద్రియ శక్తి అని తెలుసుకుని అమ్మా- నేను ఒకరినొకరు చూసుకున్నాము అని ఆ ఘటనను కృతి గుర్తుచేసుకుంది. తాను చేయబోయే పాత్రపై ఇప్పుడు మరింత నమ్మకం పెరిగిందని కూడా తెలిపింది. నిజానికి ఆ ఆత్మకు ధన్యవాదాలు. ఎందుకంటే మేం ఆత్మలను చూసామని.. మాట్లాడామని చెబితే ప్రజలు నమ్మరు కదా! అందుకే ఆ అనుభవం నాకు చాలా సహాయపడింది. ఈ చిత్రానికి ముందు అలాంటి అనుభవం నాకు లేదు. కానీ ఇప్పుడు నాకు వేరే మార్గం లేదు. కాబట్టి ఇది నా పాత్రపై నా నమ్మకాన్ని మరింత బలోపేతం చేసిందని కృతి తెలిపిందిఈ చిత్రంలో కార్తీ పోలీసు అధికారిగా నటిస్తున్నారు.. కరుణాకరన్ అతడి అసిస్టెంట్ గా పని చేసారు. సత్యరాజ్, రాజ్‌కిరణ్, ఆనంద్ రాజ్, శిల్పా మంజునాథ్, కరుణాకరన్, జి ఎం సుందర్, రమేష్ తిలక్ తదితరులు నటించారు





## మిర్రర్ ఫోజులతో గిలిగింతలు పెడుతున్న శర్వానంద్ బ్యూటీ!

చాలామంది హీరోయిన్స్ ఇండస్ట్రీలో తమకంటూ ఒక స్థానాన్ని నిలబెట్టుకోవడానికి సోషల్ మీడియాను ఎక్కువగా ఫాలో అవుతున్నారు. కొంతమంది ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే ఫాలోవర్స్ ను పెంచుకునే ప్రయత్నం చేస్తే.. మరి కొంతమంది మొదట హీరోయిన్గా చేసి ఆ తర్వాత అవకాశాలు లేక ఇండస్ట్రీకి దూరమై.. మళ్లీ తమ ఉనికిని చాటుకోవడానికి సోషల్ మీడియాను వేదికగా చేసుకుంటున్న విషయం తెలిసిందే. అందులో గ్లామర్ వలకబోస్తూ అభిమానులకు నిద్ర లేకుండా చేస్తున్నారు. ఇంకొంతమంది భిన్నవిభిన్నమైన ఫోజులతో యువతకు గిలిగింతలు పెడుతున్నారని చెప్పవచుఈ క్రమంలోనే తెలుగు సినీ ఇండస్ట్రీలోకి 2014లో వచ్చిన రన్ రాజా రన్ అనే సినిమాతో అడుగుపెట్టి.. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాలో హీరోగా శర్వానంద్ నటించగా.. అడివి శేష్, కోటా శ్రీనివాసరావు , సంపత్ రాజ్ తదితరులు కీలకపాత్రలు పోషించారు. యు వి క్రియేషన్స్ బ్యానర్ పై తెరకెక్కిన ఈ చిత్రానికి సుజిత్ దర్శకత్వం వహించారు. మంచి విజయం అందుకోవడంతో శర్వానంద్ బ్యూటీగా మంచి పేరు సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈమె ఎవరో కాదు సీరత్ కపూర్1993 ఏప్రిల్ 3వ తేదీన వినీత్ కపూర్ , నీనా సిహోతా కపూర్ జంటకు ముంబైలో జన్మించింది.. తండ్రి హోటల్ యజమాని కాగా తల్లి ఎయిర్ ఇండియాలో ఎయిర్ హోస్టెస్ గా పనిచేసింది. ముంబైలోని సాంతా క్రూజ్ లోని పోదర్ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రాథమిక విద్యను, బాంద్రా లోని ఆర్డి నేషనల్ కాలేజీలో మాధ్యమిక విద్యను పూర్తి చేసిన ఈమె బిఏ మాస్ కమ్యూనికేషన్ లో చేరి, సినిమాల కోసం డిగ్రీ చదువును మధ్యలోనే ఆపేసిందిఆ తర్వాత నృత్య వృత్తిలో ఉన్నత స్థాయికి చేరిన ఈమె 16 ఏళ్ల వయసులోనే ముంబైలోని డాన్స్ వర్క్స్ లో యాష్లే లోబో వద్ద బాలీవుడ్ కొరియోగ్రాఫర్ గా తన జీవితాన్ని మొదలు పెట్టింది. అకాడమీలో నృత్య బోధకురాలిగా పనిచేసింది. అదే సమయంలో రాక్ స్టార్ సినిమాకు సహాయ నృత్య దర్శకురాలిగా కూడా పనిచేసిందిఆ తర్వాత ఒక్క క్షణం వంటి చిత్రాలలో నటించింది. గత ఏడాది భామాకలాపం 2, మనమే , ఉషా పరిణయం వంటి చిత్రాలలో నటించింది. ఈ మధ్య గత కొన్ని నెలలుగా ఇండస్ట్రీకి దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఇప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ అయిపోయింది. ఈ క్రమంలోనే తాజాగా ఓసియన్ బ్లూ కలర్ డ్రెస్ ధరించి.. మిర్రర్ ముందు మత్తెక్కించేలా ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా సీరత్ కపూర్ షేర్ చేసిన సెల్ఫీ మిర్రర్ ఫోజులకు అభిమానులు సైతం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

### సోషల్ మీడియాని
## షేక్ చేస్తున్న ఎన్టీఆర్ కొత్త లుక్..

కానీ సడన్గా ఎన్టీఆర్ కి సంబంధించిన కొత్త లుక్ వైరల్ అవ్వడంతో ఇప్పటివరకు ఎన్టీఆర్ ని ట్రోల్ చేసిన నోళ్ళన్ని మూత పడిపోయాయి.సినీ సెలబ్రిటీలు ఏం చేసినా కూడా అది సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గానే మారుతుంది. వాళ్లు వెరైటీ డ్రెస్ వేసినా.. కొత్త లుక్ లో కనిపించినా అభిమానులు ఆ లుక్ ని తెగ వైరల్ చేస్తూ ఉంటారు. అయితే తాజాగా జూనియర్ ఎన్టీఆర్ కి సంబంధించి కొత్త లుక్ వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో జూనియర్ ఎన్టీఆర్ చాలా స్టైలిష్ గా కనిపిస్తున్నారు. జీన్స్ ప్యాంట్,షర్ట్ ధరించిన ఎన్టీఆర్.. స్టైల్ గా కాలు మీద కాలు వేసుకొని కూర్చొని గాగుల్స్ పెట్టుకొని.. చేతులు కట్టుకొని సోఫాలో కూర్చున్న ఒక ఫోటో ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది.. ఈ ఫోటోలో ఎన్టీఆర్ తన చేతికి పెట్టుకున్న వాచ్ కూడా వైరల్ అవుతుంది. ప్రస్తుతం ఈ రెండు ఫోటోలు ఇంటర్నెట్లో చక్కర్లు కొట్టడంతో చాలామంది జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఈ ఫోటోలను తెగ వైరల్ చేస్తున్నారుఅలాగే ఈ ఫోటోలో ఎన్టీఆర్ చాలా సన్నగా కూడా కనిపిస్తున్నారు. అయితే తాజాగా మలబార్ యాడ్ లో కనిపించిన జూనియర్ ఎన్టీఆర్ పై ట్రోల్స్ రాగా..ఈ ఫోటోపై మాత్రం ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. సోఫాలో కూర్చున్న ఎన్టీఆర్ చాలా స్టైలిష్ గా ఉన్నారని ఆయన లుక్ అద్భుతంగా ఉంది అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. అయితే మలబార్ యాడ్ పై ట్రోలింగ్ జరిగిన రెండు రోజులకే మళ్ళీ ఎన్టీఆర్ కి సంబంధించిన న్యూ లుక్ నెట్టింట్లో వైరల్ అవ్వడంతో చాలామంది షాక్ అవుతున్నారు. ఇదేంటి ఇంత తొందరగా ఎన్టీఆర్ లుక్ చేంజ్ చేసుకున్నారు అని షాక్ అయిపోతున్నారుఅయితే మలబార్ యాడ్ లో జూనియర్ ఎన్టీఆర్ గుబురు గడ్డంతో చాలా సన్నబడి కనిపించడంతో కొంతమంది నెటిజన్స్ ఆయన లుక్ పై ట్రోలింగ్ చేశారు.ఇదేంటన్న ఇలా మారిపోయావ్.. బక్క చిక్కిపోయి గుబురు గడ్డంతో ఉన్నావ్.. అసలు గుర్తు పెట్టలేకపోతున్నాం అంటూ కామెంట్స్ చేశారుకానీ సడన్గా ఎన్టీఆర్ కి సంబంధించిన కొత్త లుక్ వైరల్ అవ్వడంతో ఇప్పటివరకు ఎన్టీఆర్ ని ట్రోల్ చేసిన నోళ్ళన్ని మూత పడిపోయాయి. ఇక ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ మూవీ చేసిన సంగతి మనకు తెలిసిందే. ఈ సినిమా కోసమే ఎన్టీఆర్ తన లుక్ మొత్తం చేంజ్ చేసుకున్నారు.

## షూటింగ్ లో గాయపడ్డ రాజశేఖర్.. 'బైకర్' వచ్చేదెప్పుడు?



%సీనియర్ హీరో, స్టార్ నటుడు రాజశేఖర్.. ఇప్పుడు బైకర్ మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. యువ కథానాయకుడు శర్వానంద్ లీడ్ రోల్ లో రూపొందుతున్న ఆ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఆ మూవీకి అభిలాష్ కంకర దర్శకత్వం వహిస్తున్నారు. షూటింగ్ ను కొన్ని నెలలుగా జరుపుతున్నారుఅయితే రీసెంట్ గా షూటింగ్ లో రాజశేఖర్ గాయపడినట్లు తెలుస్తోంది. యాక్షన్ సీన్ చిత్రీకరిస్తున్న సమయంలో జరిగిన ఓ ప్రమాదంలో ఆయన కాలి మడమకు తీవ్రమైన గాయమైందట. ముఖ్యంగా, మడమ ఎముక పలుచోట్ల పగిలినట్లు సమాచారం. దీంతో తీవ్ర నొప్పితో బాధపడ్డ ఆయనను ఆసుపత్రికి తరలించగా, ఆపరేషన్ తప్పదని వైద్యులు సూచించారుకాలు మడమ భాగంలో బోన్ ఫ్రాక్చర్ కావడంతో ఆయన అత్యవసరంగా ఆపరేషన్ చేయించుకున్నారు. రెండు గంటలకు పైగా కొనసాగిన ఆపరేషన్ లో ఆర్థోపెడిక్ బృందంతో రాజశేఖర్ సమన్వయం చేస్తూ పూర్తిగా సహకరించారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఇప్పుడు ఆయన ఆరోగ్యం మెరుగవుతున్నట్లు సన్నిహిత వర్గాలు తెలిపాయి'గత వారం బైకర్ మూవీ షూటింగ్ సందర్భంగా ఓ ప్రమాదం జరిగింది. యాక్షన్ సీన్ ను షూట్ చేస్తుండగా రాజశేఖర్ కాలికి తీవ్రంగా దెబ్బ తగిలింది. చీలమండలో పలు ఫ్రాక్చర్లు ఉన్నాయి. తీవ్రమైన నొప్పి ఇబ్బంది పెట్టినప్పటికీ ఆయన సర్జరీకి సహకరించారు. రెండు గంటల పాటు జరిగిన సర్జరీ సక్సెస్ అయింది" అని సన్నిహిత వర్గాలు వెల్లడించాయిరాజశేఖర్ కు పూర్తిస్థాయి విశ్రాంతి అవసరమని వైద్యులు స్పష్టంగా సూచించారు. ముఖ్యంగా మడమను ఏ విధంగా కూడా అస్సలు కదిలించకూడదని, కనీసం మూడు వారాల నుంచి నాలుగు వారాల వరకు బెడ్ రెస్ట్ తప్పనిసరి అని తెలిపారట. దీంతో రాజశేఖర్ ఇప్పుడు విశ్రాంతి తీసుకుంటున్నారు. మళ్లీ జనవరిలో సెట్స్ లో అడుగు పెట్టనున్నట్లు సమాచారంఅయితే ఆ ఘటన కారణంగా బైకర్ మేకర్స్ షూటింగ్ ను తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. రాజశేఖర్ ఆరోగ్యమే ప్రధానంగా భావించి.. షూటింగ్ షెడ్యూల్ ను మార్చుతున్నట్లు సమాచారం. ఆయన గాయం నుంచి కోలుకున్న వెంటనే సినిమా చిత్రీకరణను తిరిగి ప్రారంభించేలా మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు ఇప్పుడు టాక్ వినిపిస్తోందినిజానికి.. బైకర్ మూవీ డిసెంబర్ 6వ తేదీన విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించారు. అనౌన్స్ కూడా చేశారు. కానీ ప్రేక్షకులకు ఒక సరికొత్త అనుభూతిని అందించేందుకు వాయిదా వేస్తున్నట్లు కొన్ని రోజుల క్రితం ప్రకటించారు. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఆ తర్వాత రాజశేఖర్ గాయపడ్డారు. మరి బైకర్ మూవీ షూటింగ్ పూర్తి చేసుకుని ఎప్పుడు రిలీజ్ అవుతుందో వేచి చూడాలి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU** & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463** & Published at ,HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**